నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...!

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి Rangareddy	శనివారం 31-10-2026 SATURDAY 31-10-2026	సంపుటి: 15 Volume: 15	సంచిక: 141 Issue : 141	పేజీలు : 8 Page's: 8	వెల: 3/- Rs: 3/-

పబ్లిక్ టాక్ - రుస్తుం కార్టూన్

ఆఖరి శ్వాస వరకు
ప్రజా సేవ చేస్తూనే ఉంటా

- ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా
దేశం కష్టాల్లో ఉంటే కొందరు సంతోషిస్తున్నారు
- దేశానికి అత్యంత బలమైన స్తంభాల్లో అన్నదాతలు
ఒకరని ప్రధాని మోదీ అన్నారు. గుజరాత్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.



న్యూ ఢిల్లీ (నమస్తే హైదరాబాద్): దేశం కష్టాల్లో ఉంటే సంతోషించే వ్యక్తులు కొందరు ఉన్నారని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. తనను అప్రతిష్టపాలు చేసేందుకు ఇరాన్ యుద్ధం తర్వాత రైతులకు ఎరువులు, ప్రజలకు ఎల్పీజీ గ్యాస్ అందవని కొందరు పనిగట్టుకుని వదంతులు సృష్టించారని మండిపడ్డారు. తన ఆఖరి శ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని ప్రధాని తెలిపారు. గుజరాత్‌లోని బనస్కాంతలో 14వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అలాగే భీల్డీలో ఏర్పాటు చేసిన 'భారత్ బోవిన్ బ్రీడింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్'ను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితుల మధ్య ఎరువుల

మిగతా 2లో...

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ
భూములను కాపాడాం

- మియాపూర్‌లో 550 ఎకరాలపై సుప్రీంకోర్టు తీర్పు
- భూముల విలువ రూ.50 వేల కోట్లు అని సీఎం వెల్లడి
- రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు కాపాడినట్లు ప్రకటన
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుపై భూ ఆక్రమణ ఆరోపణలు

హైదరాబాద్(నమస్తే హైదరాబాద్): మియాపూర్‌లోని 550 ఎకరాల భూములను కొల్లగొట్టేందుకు కేసీఆర్, ఆయన బంధువులు అనేక రకాలుగా ప్రయత్నించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. భూములను కొట్టేసేందుకు గోల్డ్‌స్టోన్ ప్రసాదరావు ప్రయత్నించారన్న

మిగతా 2లో...

యూపీలో మరోసారి అధికారంలోకి వస్తాం



న్యూ ఢిల్లీ (నమస్తే హైదరాబాద్): ఉత్తరప్రదేశ్‌లో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు రాష్ట్రంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)ని అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పటికే దీనిని అనేక రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని వెల్లడించారు. మమ్మల్ని ఎవరూ కదిలించలేరు! ప్రస్తుతం యూపీలో బీజేపీ ప్రభుత్వం సుస్థిరంగా ఉందని, దానిని ఎవరూ కదిలించలేరని అమిత్ షా అన్నారు. "యూపీలో బీజేపీ ప్రభుత్వం అంగదుడి

మిగతా 2లో...

మూసీ ప్రక్షాళనకు మేము
వ్యతిరేకం కాదు

- గాంధీ సరోవరం పేరిట పేదల ఇళ్లు కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న రాంచందర్ రావు
- కాంగ్రెస్ పార్టీ తమపై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ

హైదరాబాద్ : మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఈరోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా మూసీని శుభ్రపరిచే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేయాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడానికి నిధులు

మిగతా 2లో...

ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే
ఉపేక్షించం

హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్): ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ పడేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కంచె గచ్చిబౌలి నుంచి మియాపూర్ వరకు ప్రభుత్వానికి దక్కిన వరుస న్యాయ విజయాలని పేర్కొన్నారు. కంచె గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి అనుకూల తీర్పు వచ్చిందని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈరోజు (శుక్రవారం) మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. తాజాగా మియాపూర్ భూముల విషయంలోనూ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో విజయం వరించిందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని పేర్కొన్నారు. రెవెన్యూ, న్యాయశాఖ, ప్రభుత్వ న్యాయవాదుల మధ్య సమన్వయంతో న్యాయపోరాటం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. పాత భూ రికార్డులు, రెవెన్యూ ఆధారాల పరిశీలనతో ప్రభుత్వ

మిగతా 2లో...

పనిలేక తిరుగుతున్నానా?
రేవంత్ సర్కార్‌ను కూల్చేదాకా ఆగను

- జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఈటల పాదయాత్ర
- ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని హెచ్చరిక
- నిధులు తేలేకపోతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్
- డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని డిమాండ్
- డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆవేదన

జవహర్‌నగర్(నమస్తే హైదరాబాద్): జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే డిమాండ్‌తో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర ఉద్రిక్తంగా సాగుతోంది. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేంత వరకే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని ఆయన హెచ్చరించారు. పనిలేక తిరుగు తున్నానంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శలపై ఈటల ఘాటుగా స్పందించారు. "డంపింగ్ యార్డ్ తొలగి ంపు కోసం

మిగతా 2లో...

హైదరాబాద్‌కు జనవరి నుంచి 8 నెలల పాటు
భారీ నీటి కష్టాలు

హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): హైదరాబాద్ నగరానికి 8 నెలల పాటు తీవ్ర నీటి కష్టాలు తప్పవని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి స్పష్టం చేశారు. మంజీరా, సింగూరు జలాశయాలు అడుగంటిపోవడంతో సుమారు రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల నీటి కొరత ఏర్పడనుందని ఆయన తెలిపారు. ఈ ప్రభావం వచ్చే ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ వరకు ఉంటుందని హెచ్చరించారు. ప్రాజెక్టులలో నీటి మట్టాలు పడిపోవడం, భూగర్భ జలాలు తగ్గడంతో సమస్య తీవ్రంగా మారిందని అశోక్ రెడ్డి వివరించారు. ఈ కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

మిగతా 2లో...

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా..
మళ్లీ మారిన షెడ్యూల్

- ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా వెల్లడి
- సీఈవోల విజ్ఞప్తి మేరకు షెడ్యూల్‌ను మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూ ఢిల్లీ (నమస్తే హైదరాబాద్): తెలంగాణలో నవంబర్ 26, ఏపీలో నవంబర్ 20 వరకు పొడిగించిన అభ్యంతరాల గడువుతెలంగాణలో 2.59 కోట్లు, ఏపీలో 42.55 లక్షల ఓటర్ల పేర్లకు తుది జాబితాలో చోటురెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈ వోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన

మిగతా 2లో...

ఫార్ములా ఈ రేసు కేసు.. విచారణకు
హాజరు కాని కేటీఆర్

- డిసెంబర్ 4కు వాయిదా

హైదరాబాద్(నమస్తే హైదరాబాద్): సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసు విచారణ వాయిదా పడింది. నాంపల్లి ఏసీబీ (ఆజదీ) ప్రత్యేక కోర్టులో విచారణకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ (నవీణూ) మాజీ చీఫ్ ఇంజినీర్ బి.ఎల్.ఎన్. రెడ్డి కోర్టుకు హాజరయ్యారు. అయితే కేసులో మరో నిందితుడైన స్పోర్ట్స్ కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వర రావు విచారణ ప్రారంభ సమయానికి హాజరుకాకపోవడాన్ని కోర్టు తీవ్రంగా పరిగణించింది. సమయానికి విచారణకు హాజరుకాని కారణంగా కిరణ్ మల్లేశ్వరరావుపై ఏసీబీ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ (చీడీఔ) జారీ చేసింది. ఆ తర్వాత ఆయన కొంత ఆలస్యంగా కోర్టుకు చేరుకోవడంతో, జారీ అయిన వారెంట్‌ను రీకాల్ చేయాలని కోరుతూ ఆయన తరఫు న్యాయవాది పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమయ్యారు. మరోవైపు, ఈ కేసులో నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

మిగతా 2లో...

అర్నబ్ తుపాన్ బీభత్సం

- రాష్ట్రాన్ని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు సీఎం చర్యలు

అమరావతి(నమస్తే హైదరాబాద్): అర్నబ్ తుపాన్ బీభత్సం నుంచి రాష్ట్రాన్ని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టింది. తుపాన్ ప్రభావం మొదలైనప్పటి నుంచి నాలుగు రోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర పర్యవేక్షణ, క్షేత్ర స్థాయి పర్యటనలతో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు పర్యటనకు బయలుదేరే ముందు కూడా

మిగతా 2లో...

జనరల్ న్యూస్

నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...!

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

శనివారం 31-10-2026

సంపాదకీయం



ఓటు హక్కుకోసం పోరాటం

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాల భవిష్యత్తును నిర్ణయించేది ప్రజలే. ఆ నిర్ణయానికి ప్రాతిపదిక ఓటు హక్కు. కానీ ఓటు వేయాలనే ఆసక్తి ఉన్నా, ఓటర్ల జాబితాలో పేరే లేకపోతే పౌరుడి గొంతుకకు విలువ ఉండదు. ఓటు హక్కు కల్పించడంతో పాటు, దాన్ని వినియోగించుకునే అవకాశం ప్రతి అర్హుడికీ ఉందని నిర్ధారించడం కూడా ఎన్నికల వ్యవస్థ బాధ్యత. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తలెత్తుతున్న వివాదాల నేపథ్యంలో ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో నవంబర్ 1న న్యూఢిల్లీలో 'ఓట్ బచావో-దేశ్ బచావో' ర్యాలీ నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాలను ఎప్పటికప్పుడు సరిచేయడం అవసరమే. మరణించినవారి పేర్లు కొనసాగకుండా చూడటం, నకిలీ ఓట్ల నమోదులు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన పేర్లను తొలగించడం ఎన్నికల సంఘం విధుల్లో భాగం.అయితే ఈ క్రమంలో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా చూడటం అంతకంటే ముఖ్యమైన బాధ్యత. సవరణ ప్రక్రియలో తప్పులు జరిగితే వాటి ప్రభావం కేవలం ఒక వ్యక్తిపైనే కాదు. ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యంపైనా పడుతుంది. అందువల్ల ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్ని పేర్లు తొలగించారన్న లెక్కతో కాకుండా, అనర్హుల పేర్లను సరిగా గుర్తించడంతోపాటు అర్హులందరి ఓటు హక్కును ఎంత సమర్థంగా కాపాడారన్న ప్రమాణంతో అంచనా వేయాలి. దేశవ్యాప్తంగా 30 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన గణాంకాల ప్రకారం, వివిధ దశల్లో ముసాయిదా ఓటర్ల జాబితాల నుంచి సుమారు 13.37 కోట్ల పేర్లు తొలగించబడ్డాయి. పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించినప్పుడు ప్రతి కేసునూ ఎలా పరిశీలించారు? ఓటరు అందుబాటులో లేకపోతే మరోసారి సంప్రదించారా? అభ్యంతరాలు తెలిపేందుకు తగిన సమయం ఇచ్చారా? పేర్లు తొలగించిన కారణాలను వ్యక్తిగతంగా తెలియజేశారా?అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. గణాంకాలు వెల్లడించడం మాత్రమే కాకుండా, వాటి వెనుక ఉన్న ప్రక్రియను కూడా ఎన్నికల సంఘం ప్రజలకు వివరిస్తేనే ప్రజలకు భరోసా కలుగుతుంది. అయితే దురదృష్టవశాత్తు సర్ ప్రక్రియలో పారదర్శకతతో లోపిస్తుంది. మరోవైపు 2002 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేయాలనే నిబంధనతో ప్రజల్లో అనుమానాలు రెట్టింపవుతున్నాయి.తెలంగాణలో ఓటర్ల జాబితాల సవరణపై పలు సందేహాలున్నాయి. రాష్ట్రంలో గతంలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, 2,64,87,213 మంది నుంచి గణన పత్రాలు అందినట్లు ఎన్నికల సంఘం పేర్కొనడంతో 73,39,235 మంది పేర్లు ముసాయిదా జాబితాలో లేకుండా పోయినట్లు లెక్కలు సూచిస్తున్నాయి.మరోవైపు సుమారు 92,87,577 మందికి అనుమానాస్పదం కింద నోటీసులు జారీ చేశారు. వీరందరి కోసం తెలంగాణ కాంగ్రెస్ క్షేత్రస్థాయిలో బిఎల్ఎలను నియమించి వారి ఓటు హక్కును పరిరక్షించేందుకు కృషి చేసింది. దేశ వ్యాప్తంగా తొలగించిన ఓట్ల గణాంకాలను పరిశీలిస్తే కీలకమైన అంశాలు వెలుగుచూస్తున్నాయి.గత జాబితాతో వివరాలు సరిపోలకపోవడం ప్రస్తుత ఓటరు అర్హత లేదని నిర్ధారించడానికి సరిపోతుందా? దశాబ్దాలుగా ఓటు వేస్తున్న వ్యక్తి పూర్వీకుల వివరాలు లేదా పాత చిరునామాను సమర్పించలేకపోతే అతడి హక్కు ప్రశ్నార్థకమవ్వాలా? సందేహాలపై ఎన్నికల సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదు. చిరునామా మారినవారు, తాత్కాలికంగా అందుబాటులో లేనివారు, పత్రాలు సేకరించలేని వృద్ధులు, పేదలు ఎదుర్కొనే ఇబ్బందులను కూడా అధికారులు పరిగణనలోకి తీసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికేట్ (ఎఫ్ఆర్సి)ను ప్రత్యామ్నాయ ఆధారంగా పరిగణించాలని కోరినా ఎన్నికల సంఘం పట్టించుకోలేదు. గతంలో ఓటు వేసిన వారి పేర్లు కూడా తొలగించారు. ఇప్పుడు వారు ఓటర్ల జాబితాలో పేరు నమోదు కోసం వివరాలు సమర్పించాల్సి రావడం ఎంత వరకు సమంజసం.ఓటర్ల నమోదు, తొలగింపు ప్రక్రియలో ఉపయోగించే ఫారం-6, ఫారం-7, ఫారం-8ల విషయంలోనూ స్పష్టత కరువైంది. కొత్త ఓటరు నమోదుకు ఫారం- 6, పేరు తొలగింపుకు సంబంధించిన అభ్యర్థనకు ఫారం-7, వివరాల సవరణలకు ఫారం-8 ఉపయోగిస్తారు. వీటిలో డిక్లరేషన్‌కు సంబంధించిన మార్పులు, వాటి చట్టపరమైన ఆధారాలు, ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో చోటుచేసుకున్న మార్పులపై సందేహాలు వ్యక్తమయ్యాయి. ప్రధానంగా ఫారం-6లో డిక్లరేషన్‌కు సంబంధించి నిబంధనలకు వ్యతిరేకంగా మార్పులు చేశారనే అంశంపై పెద్ద దుమారమే రేగింది. ఫారం-6లో మార్పుకు తాము అనుమతివ్వలేదని ఇప్పటికే ఉన్నత న్యాయస్థానం కూడా వ్యాఖ్యానించింది. ఫారం-7 ద్వారా ఓట్ల తొలగింపులో కూడా అక్రమాలు జరుగుతున్నాయనే కాంగ్రెస్ ఆరోపణలు తెలంగాణలో నిరూపితమైంది.హైదరాబాద్‌లో బిజెపికి చెందిన బిఎల్ఎ ఫారం-7 ద్వారా వారి వ్యతిరేక ఓట్ల తొలగింపుకు ప్రయత్నిస్తున్నప్పుడు కేసు నమోదైంది. దేశంలో ఓటు చోరీపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రుజువులతో సహా నిరూపించారు. అదే తరహాలో ఇప్పుడు సిఇసి జ్ఞానేశ్ కుమార్‌తో మరో ఇద్దరు కమిషనర్లు పలు అంశాలపై విభేదించడంతో ఎన్నికల సంఘంలో అవకతవకలపై అనుమానాలు రెట్టింపవడమే కాకుండా దీర్ఘకాలికంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు నిజమని తేలాయి. ప్రజాస్వామ్యానికి కీలకమైన ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘం బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తుండడంతో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీనియర్ నేత ప్రియాంక గాంధీ నేతృత్వంలో పార్టీ చేపట్టిన నిరసనలకు ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల నుండి భారీ స్పందన రావడంతో బిజెపి ప్రభుత్వం అణిచేయాలని ప్రయత్నిస్తుంది. స్వయం ప్రతిపత్తిగల ఎన్నికల సంఘాన్ని మోడీ ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా భ్రష్టుపట్టిస్తోంది. డిసెంబర్ 2023లో ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక చట్టంలో బిజెపి ప్రభుత్వం మార్పులు చేస్తూ నియామక కమిటీ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించి, ఆయన స్థానంలో కేంద్ర కేబినెట్ మంత్రికి చోటు కల్పించింది. అనంతరం 2024లో జ్ఞానేశ్ కుమార్‌ను సిఇసిగా నియమించి సర్‌తో సహా పలు వివాదాస్పద నిర్ణయాలకు ఆజ్యం పోసింది. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘాన్ని సంస్కరించాలని, సిఇసి తక్షణమే రాజీనామా చేయాలని, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్లతో నవంబర్ 1న ఢిల్లీలో 'ఓట్ బచావో -దేశ్ బచావో' ర్యాలీ నిర్వహించేందుకు పిలుపిచ్చింది. ఈ పోరాటంలో ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన, కార్మిక, రైతు సంఘాలు కూడా భాగస్వామ్యం అయితే మోడీ ప్రభుత్వం మెడ వంచక తప్పదు.

(మొదటి పేజీ తరువాయి)

ఆఖరి శ్వాస వరకు

భారీగా పెరిగినా ఆ భారాన్ని రైతులపై పడకుండా తమ ప్రభుత్వం అడ్డుకుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చి, వారిని సాధికారులను చేసిందని తెలిపారు."పీఎం-కిసాన్ పథకం కింద మరో విడత నిధులు రైతుల ఖాతాలకు చేరాయి. దేశానికి అత్యంత బలమైన స్తంభాల్లో మన అన్నదాతలు ఒకరు. అంతేకాదు, మా ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతులను శక్తిమంతులను చేయడానికే అత్యధిక ప్రాధాన్యతనిచ్చింది. ఈ రోజు, దాదాపు 10 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 18,000 కోట్లకు పైగా మొత్తాన్ని బదిలీ చేశాం. గుజరాత్‌లోని 50 లక్షల మందికి పైగా రైతులు దీనివల్ల లబ్ధి పొందారు."

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ

ఆయన ఈ భూముల విషయంలోనే బీఆర్?ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదరరావుకు ప్రసాదరావు ఖరీదైన కారు బహుమతిగా ఇచ్చారని అన్నారు.కేసీఆర్ సర్కారు ఏ ప్రయత్నం చేయలేదుకొందరు అధికారులను అడ్డంపెట్టుకుని భూములు కొట్టేయాలని బీఆర్?ఎస్? నేతలు చూశారన్న సీఎం రేవంత్ రెడ్డి ఈ వివాదంలో ఆ అధికారులు కూడా అరెస్టయ్యారని తెలిపారు. మియాపూర్‌లోని 550 ఎకరాలను కాపాడేందుకు కేసీఆర్ సర్కారు ఏ ప్రయత్నం చేయలేదని అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలిపారు. సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించి రూ.50 వేల కోట్ల ఆస్తిని కాపాడుకోగలిగామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాగానే ఈ భూములు స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఈ భూములను వేలం వేసి దళిత, బహుజనుల కోసం ఖర్చు చేస్తామని ప్రకటించారు.

గతంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు భూ కబ్జా వ్యవహారాలపై పోరాడితే కక్ష గట్టి జైలుకు పంపారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. భూములను విక్రయించి నీటిపారుదల, విద్యా, వైద్యం వంటి తదితర రంగాలకు కేటాయిస్తామన్నారు. ఈ అంశంపై క్యాబినెట్ లో చర్చిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 1.50 లక్షల కోట్ల విలువైన భూములు రక్షించినట్లు వెల్లడించారు.ఎమ్మెల్యేకు నజరానాగా అప్పగిస్తేబీఆర్?ఎస్ నాయకులు కంచె గచ్చిబౌలి, మామిడిపల్లి భూములను కొట్టేసేందుకు ప్రయత్నిస్తే న్యాయ పోరాటంలో గెలిచామని సీఎం అన్నారు. గుర్రంగూడలో అటవీ భూములను కేటీఆర్ అనుచరులు కబ్జాకు ప్రయత్నిస్తే సుప్రీం కోర్టుకు వెళ్లి కాపాడినట్లు తెలిపారు. మంచిరేవులలో 143 ఎకరాల భూమిని కేటీఆర్ రాయలసీమ బిల్డర్స్?తో కలిసి కబ్జాకు ప్రయత్నిస్తే దానిని రక్షించామన్నారు. అందులో ప్రస్తుతం పోలీసుల పిల్లల కోసం స్కూల్ నిర్మించినట్లు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమిని బీఆర్ఎస్?లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు నజరానాగా అప్పగిస్తే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.హరీశ్ రావు మామ కబ్జామాజీమంత్రి హరీశ్? రావు మామ హనుమంత రావు కబ్జా పెట్టిన భూములను అధికారులు సర్వే చేయకుండా అడ్డుకుంటున్నారని చెప్పారు. పైగా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని సీఎం రేవంత్ చెప్పారు. భూముల ఆక్రమణపై బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై అనేక తప్పుడు ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు. శాసనసభలో చర్చ పెట్టి చర్యలకు దిగితే తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మియాపూర్ భూములపై ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తే ఎందుకు బీఆర్ఎస్ నాయకులు స్పందించడం లేదని ప్రశ్నించారు. కనీసం రెవెన్యూ అధికారులను ఎందుకు బీఆర్ఎస్ నాయకులు అభినందించడం లేదని అన్నారు.

యూపీలో మరోసారి ...

దీనిని ఎవరూ కదిలించలేరు. బీజేపీ మళ్లీ యూపీలో ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు" అని పేర్కొన్నారు. మరోవైపు సమాజ్?వాదీ పార్టీ ఇకపై యూపీలో అధికారంలోకి రాదని అమిత్ షా అన్నారు. "అఖిలేశ్? బాబూ, గుర్తుంచుకోండి. వచ్చే 30 ఏళ్ల వరకు మీ పార్టీ ఉత్తరప్రదేశ్?లో ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ప్రజలు మీ మూడో తరానికి కూడా క్షమించరు" అని అన్నారు. ఈ సందర్భంగా 1990 అక్టోబర్? 30న అయోధ్యలో కరసేవకులపై పోలీసులు జరిపిన కాల్పులను అమిత్ షా ప్రస్తావించారు. అయోధ్య రామమందిర నిర్మాణం కోసం పోరాడుతున్న కరసేవకులపై సమాజ్?వాదీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పోలీసులు కాల్పులు జరిపారని ఆయన గుర్తు చేశారు. "నేను (సమాజ్?వాదీ పార్టీ) వారిని అడగాలని అనుకుంటున్నాను. ఏ ప్రాతిపదికన మీరు ప్రభుత్వం ఏర్పాటు గురించి మాట్లాడుతున్నారు? మీరు రామభక్తులపై కాల్పులకు ఆదేశించారు. కానీ మేము రామమందిరాన్ని నిర్మించాం" అని పేర్కొన్నారు.

మూసీ ప్రక్షాళనకు మేము

లేవని చెబుతున్న ప్రభుత్వం, మూసీ ప్రక్షాళన పేరుతో వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమవ్వడం విచిత్రంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు.ఢిల్లీలో విపక్షాలు తలపెట్టిన 'మాక్ పార్లమెంట్'పైనా రాంచందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో యూపీఏ హయాంలో ములాయం సింగ్ యాదవ్ నాయకత్వంలో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తే, దాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారని సోనియా గాంధీ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌ను ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించిన కాంగ్రెస్ నేత, మాజీ స్పీకర్ మీరా కుమార్ విషయాన్ని ప్రస్తావిస్తూ... ఇప్పుడు అదే కాంగ్రెస్ నేతలు రాజకీయ స్వలాభం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే

హక్కుల పరిరక్షిసు_న్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు రాష్ట్ర ప్రజల ఉమ్మడి ఆస్తి అని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. న్యాయ పోరాటంలో కీలక పాత్ర పోషించిన రెవెన్యూ అధికారులు, న్యాయ నిపుణులకు మంత్రి అభినందనలు తెలిపారు. భవిష్యతు తరాల ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూములను కాపాడుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

పనిలేక తిరుగుతున్నానా?

చేస్తుంటే, ఈటల రాజేందర్‌కు పనిలేక తిరుగుతున్నాడని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేదాకా మాత్రమే కాదు.. మీ ప్రభుత్వం కూలిపోయే వరకు నేను తిరుగుతూనే ఉంటా" అని ఆయన స్పష్టం చేశారు.జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ రీసైక్లింగ్ కోసం అయ్యే ఖర్చుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయాలని ఈటల డిమాండ్ చేశారు. నివేదిక ఇస్తే, ప్రధానమంత్రి మోదీని ఒప్పించి అవసరమైన నిధులను తానే తీసుకొస్తానని ప్రకటించారు. ఒకవేళ తాను నిధులు తీసుకురావడంలో విఫలమైతే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ విసిరారు.అక్టోబర్ 27న ఏదులాబాద్‌లోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఈటల తన పాదయాత్రను ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ కాలుష్యం వల్ల పరిసర గ్రామాలు, కాలనీల్లోని ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, గాలి, భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని, తక్షణమే దాన్ని తరలించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

ఫార్ములా ఈ రేసు కేసు..

న్యాయవాది ఆబ్సెంట్ (హాజరు మినహాయింపు) పిటిషన్ దాఖలు చేశారు. ఫార్ములా ఈ రేసు కేసు విచారణలో భాగంగా దాఖలైన డిశ్చార్జ్ పిటిషన్‌పై కూడా కోర్టులో వాదనలు జరిగాయి. ఈ డిశ్చార్జ్ పిటిషన్‌పై తమ కౌంటర్ దాఖలు చేయడానికి ఏసీబీ తరఫు న్యాయవాదులు మరికొంత సమయం కావాలని కోర్టును అభ్యర్థించారు. శుక్రవారం నాడు ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ఏసీబీ న్యాయస్థానం తదుపరి విచారణను డిసెంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది.

హైదరాబాద్‌కు జనవరి నుంచి 8 నెలల పాటు

100 వీ+ఞ, కృష్ణా నది నుంచి 10-15 వీ+ఞ, ఉస్మాన్‌సాగర్ నుంచి మరో 5 వీ+ఞ నీటిని నగరానికి తరలించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ చర్యల ద్వారా 60 శాతం కొరతను భర్తీ చేయగలిగినా, మరో 20 నుంచి 40 శాతం నీటి ఎద్దడి కొనసాగుతుందని ఆయన అంగీకరించారు.ఈ నీటి సంక్షోభం ప్రభావం నగరంలోని ఏడు నియోజకవర్గాలపై అధికంగా ఉంటుందని అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా శేరిలింగంపల్లిలో 80 శాతం వరకు నీటి సమస్య ఉండొచ్చని అంచనా వేశారు. అలాగే పటాన్‌చెరు నుంచి నార్సింగి వరకు ఉన్న ప్రాంతాల్లో సుమారు 3 లక్షల కనెక్షన్లకు నీటి సరఫరాలో ఇబ్బందులు తప్పవని తెలిపారు. దీంతో రాబోయే రోజుల్లో నగరవాసులు నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

అర్నబ్ తుపాన్ బీభత్సం

అధికారులతో మరోసారి సమీక్ష నిర్వహించి విద్యుత్, రహదారులు, సమాచార వ్యవస్థల పునరుద్ధరణలో పురోగతిని తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి విద్యుత్ సిబ్బందిని రప్పించి సరఫరా పునరుద్ధరణను వేగవంతం చేశారు. చివరి వ్యక్తికి సాయం అందే వరకు, ప్రతి సమస్య పరిష్కారమయ్యే వరకు ఇదే వేగంతో పనిచేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.అధికారులు అందించిన వివరాల ప్రకారం, ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిచిన 5,404 గ్రామాలకు గాను 4,881 గ్రామాల్లో సరఫరా పునరుద్ధరించారు. అంటే దాదాపు 90 శాతం గ్రామాలకు విద్యుత్ అందుబాటులోకి వచ్చింది. ప్రభావితమైన 552 సబ్‌స్టేషన్లలో 513 పునరుద్ధరించగా మరో 39 సబ్‌స్టేషన్లలో పనులు కొనసాగుతున్నాయి.

విద్యుత్ పునరుద్ధరణ వేగవంతం : విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో విద్యుత్ సరఫరా నిలిచిన గ్రామాలన్నింటికీ తిరిగి సరఫరా అందించారు. అయితే కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాల్లో పరిస్థితి ఇంకా సవాలుగానే ఉంది. కోనసీమలో 316 గ్రామాలకు గాను 87 గ్రామాల్లో, పశ్చిమగోదావరిలో 318 గ్రామాలకు గాను 154 గ్రామాల్లో మాత్రమే విద్యుత్ పునరుద్ధరించారు. ఈ రెండు జిల్లాల్లో మరో 393 గ్రామాలకు సరఫరా అందించాల్సి ఉంది. ప్రధాన 33 కేవీ ఫీడర్లు 509కి గాను 489 పునరుద్ధరించగా 11 కేవీ ఫీడర్లు 2,958కి గాను 2,355 అందుబాటులోకి వచ్చాయి.

నవంబర్ 30న ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా..

ప్రచురితం కానుంది.ఈ మేరకు ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల సీఈవోలకు వేర్వేరుగా సమాచారం అందించింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మా ర్పులపై వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన గడువును తెలం గాణలో నవంబర్ 26 వరకు, ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 20 వరకు పొడిగించింది.

వాస్తవానికి పాత షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నవంబర్ 9న, ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 30నే తుది జాబితా విడుదల కావాల్సి ఉంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో సీఈవోల అభ్యర్థన మేరకు ఈసీ గడువును పొడిగించింది.సవరించిన షెడ్యూల్ వివరాలను క్షేత్రస్థాయి అధికారులందరికీ తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఈసీ తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అదేవిధంగా మార్పు చేసిన షెడ్యూల్ గురించి రాజకీయ పార్టీలకు కూడా రాతపూర్వకంగా సమాచారం అందించాలని సూచించింది.

గణాంకాల వివరాలు

ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు తెలంగాణలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,64,87,213 మంది మాత్రమే తమ వివరాలను నమోదు చేసుకున్నారు. మిగిలిన 73,39,235 మంది ఓటర్లను వలస వెళ్లినవారు, మరణించినవారు, చిరునామా మారినవారు, నకిలీ ఓట్ల కేటగిరీ కింద గుర్తించి డ్రాఫ్ట్ జాబితా నుంచి తొలగించారు.అక్టోబర్ 29 నాటికి అందిన సమాచారం ప్రకారం.. తెలంగాణలో జారీ చేసిన 92,88,188 నోటీసులకు గానూ 92,81,189 నోటీసులు ఓటర్లకు అందజేశారు. వీటిలో 92,08,443 నోటీసులపై విచారణ పూర్తయింది. ఇప్పటివరకు మొత్తం 2,59,22,684 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి అధికారులు ఆమోదం తెలిపారు. వీరిలో 59,31,395 మంది ఓటర్ల విషయంలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించారు. మరో 30,64,168 మందిని 2002 నాటి జాబితా నుంచి మ్యాపింగ్ చేశారు. విచారణ అనంతరం 50,690 మంది ఓటర్లు జాబితాలో చేరడానికి అర్హులు కారని అధికారులు తేల్చారు.ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే.. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి 44,28,858 నోటీసులపై విచారణ పూర్తయింది. వీరిలో 42,55,630 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి ఆమోదం లభించింది. పరిశీలన తర్వాత 1,73,662 మంది ఓటర్లు జాబితాలో చోటు దక్కించుకోవడానికి అర్హులు కారని అధికారులు నిర్ధారించారు.

నెతన్యాహు నెగ్గితే భద్రత ఎవరికి?

అక్టోబర్ 27న ఇజ్రాయెల్‌లో జరిగిన ఎన్నికల్లో ప్రస్తుత ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రధాన కేంద్ర బిందువుగా మారారు. ఇజ్రాయెల్ ఏర్పడిన 78 సంవత్సరాల చరిత్రలో దాదాపు రెండు దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగిన నెతన్యాహుకు ఈ ఎన్నికలు అతిపెద్ద పరీక్షగా నిలిచాయి. 2021లో అధికారం కోల్పోయినప్పటికీ, 2022లో విజయం సాధించి తీవ్ర భావజాలం వైపు మొగ్గు చూపారు. అల్ట్రా ఆర్థడాక్స్ పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిర్ణయాలపై సుప్రీంకోర్టు నియంత్రణ తగ్గించగలిగారు. 2023 అక్టోబర్ 7న

ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయగా, గాజాలో నెతన్యాహు నాయకత్వంలో భీకర సమరం సాగింది. ఇదో మారణహోమం అన్న తీవ్ర విమర్శలు వచ్చాయి.మరోవైపు ప్రతిపక్ష పార్టీలు అక్టోబర్ 7న హమాస్ దాడి ఇజ్రాయెల్ భద్రతా వైఫల్యమేనని, దీనికి నెతన్యాహును బాధ్యుడిగా నిలబెడతామని, నిరంతరం సాగుతున్న యుద్ధాలకు ముగింపు పలుకుతామని వెల్లడించాయి. ఈ ఎన్నికలు నెతన్యాహును అధికారం లోంచి తొలగించడానికి విపక్షాలకు ఒక అవకాశంగా మారాయి. అయితే ఈ ఎన్నికల ఫలితాలు మిశ్రమ సంకేతాలను అందించాయి. బుధవారం సాయంత్రం

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237
శనివారం 31-10-2026

రామంతపూర్‌లో బీజేపీలోకి భారీగా యువత చేరికలు

- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్
- నవంబర్ 2న అమిత్ షా మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

రామంతాపూర్, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్): రామంతపూర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లోకి భారీగా యువత చేరారు. గురువారం రామంతపూర్ డివిజన్ పరిధిలోని గోకులే నగర్‌లో డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ అత్యవసర కార్యవర్గ సమావేశానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నాయకత్వంలో, సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో యువకులు బీజేపీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడంతో స్థానిక బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది.

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

ఈ సందర్భంగా ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.
నవంబర్ 2న కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'లోక్‌తంత్ర బచావో -- అరాచకత హటావో' మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. అలాగే మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించాలనే డిమాండ్‌తో చేపట్టిన 'జవహర్‌నగర్ జన సంకల్ప యాత్ర' ముగింపు సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పలువురు నాయకులు, కార్యకర్తల హాజరు

ఈ సమావేశంలో హబ్సిగూడ మాజీ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, మాజీ కౌన్సిలర్లు చింతోజు శ్రీనివాసాచారి, బొడ్డుపల్లి శ్రీనివాస్, తిండేరు హనుమంతరావు, బీజేపీ సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వరరావు, ముత్తినేని జగదీష్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపెల్లి ఉపేందర్, ఇటికల వెంకటేష్, కామేష్, శాగా రవి, చంద్రమౌళి, సంజయ్ పటేల్, సంకూరి కుమారస్వామి, ఊరే నాగేష్ గుప్తా, వి. సురేష్, మాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పెంటమ్ శైలేందర్, అంజయ్య పటేల్, నాసు సతీష్, వై. హేమంత్, గోసుల మధు, వేముల తిరుపతయ్య, వెంపటి రామ్ రాజ్, సోమ శ్రీనివాస్ గుప్తా, రజనీకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శివ, గోరే బాయ్, బొడ్డుపల్లి బాలరాజ్, అశోక్ ముదిరాజ్, మిట్టు అనిల్, దేవా, వెంకటేష్, వినీత్, గౌతమ్, ప్రణీత్, ప్రీతం, మహిళా నాయకురాళ్లు అంబటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగ గౌడ్, ఉమాదేవి, కీర్తి ముదిరాజ్, నాసు కీర్తి, భాగ్య పాల్గొన్నారు.

వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలకు ప్రత్యేక కమిటీ నియామకం

- పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు
- ఇంటింటి సర్వే ద్వారా అర్హులైన కాలనీ యజమానులకు ఓటు హక్కు

వెంకట్ రెడ్డి నగర్, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్): వెంకట్ రెడ్డి నగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలను పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఎలక్షన్ కమిటీని నియమించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం సాయి కిరణ్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పూర్తి బాధ్యతలను ప్రత్యేక కమిటీకి అప్పగించినట్లు ఆయన వెల్లడించారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితా రూపకల్పనఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎలక్షన్ కమిటీ సభ్యులు కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమానుల వివరాలను సేకరించనున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా సర్వే నిర్వహించి, ఓటర్ల జాబితాను రూపొందించనున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి సర్వే, ఓటర్ల జాబితా తయారీ, పోలింగ్ నిర్వహణ, ఫలితాల ప్రకటన వరకు కమిటీ పూర్తి బాధ్యతలు నిర్వర్తించనుంది.

----ఎన్నికల్లో పోటీకి కమిటీ సభ్యులు అనర్హులు

ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించేందుకు ఎలక్షన్ కమిటీలో నియమితులైన సభ్యులు రాబోయే వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎలాంటి పదవికీ పోటీ చేయడానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడి, నూతన అధ్యక్షుడు, కార్యవర్గం ఎన్నికయ్యే వరకు ప్రస్తుత అధ్యక్షుడు గడ్డం సాయి కిరణ్ కొనసాగుతారని తెలిపారు.

----త్వరలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటన

ఎన్నికల నిర్వహణ విధానం, నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలు, ఇతర ఎన్నికల విధివిధానాలతో పాటు పూర్తి షెడ్యూల్‌ను ఎలక్షన్ కమిటీ త్వరలోనే కాలనీ ప్రజలకు ప్రకటించనుంది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కాలనీవాసులందరూ కమిటీకి సహకరించాలని, ఇంటింటి సర్వేలో పాల్గొని సరైన వివరాలు అందించాలని అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం సాయి కిరణ్ కోరారు.

-----ఎలక్షన్ కమిటీ సభ్యులు వీరే

ఎలక్షన్ కమిటీ సభ్యులుగా పి. బుచ్చిరెడ్డి, బిల్లకంటి యాదయ్య, లక్ష్మణ్ ప్రసాద్ శర్మ, సోమశేఖర్ గౌడ్, నాగుల కనకయ్య, బాణాల నారాయణ, దూకిడి నాగేశ్వర్ రావు, పెంటం రమేష్, గోడిశాల నరేష్ గౌడ్, ఆవుల సుధాకర్, కానుకంటి రాము గౌడ్, శంకర్ చారి, తోట శ్రీనివాస్, సుధగాని మల్లేష్ గౌడ్, మద్దికుంట శ్రీనివాసులు, రంగనాథ్, ప్రసాద్, పూజారి శశి, దివిటి శ్రీకాంత్, గుడుగుంట్ల మల్లేష్ నియమితులయ్యారు.

కలెక్టరేట్ ముందు బోనాలు మరియు బతుకమ్మలతో ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల నిరసన

హనుమకొండ అక్టోబర్ 30 నమస్తే హైదరాబాద్
హనుమకొండ జిల్లాలో కలెక్టర్ ఆఫీస్ ముందు18 వా రోజు వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఎన్ హెచ్ ఉద్యోగులు బోనాల తో నిరసన వ్యక్తం వారికి పర్మినెంట్ కావాలని ఉద్యోగ భద్రత కావాలని ప్రభుత్వాన్ని వేడుకుంటూ నిరసన వ్యక్తం చేశారు బతుకమ్మ దసరా బోనాలు సమ్మె కాలంలోనే గడిచిపోయాయని తమ బాధను అర్థం చేసుకోమని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించే వారికి వారి ఆరోగ్యాలకు భద్రత లేదని గవర్నమెంట్ కార్యాలయంలో కాంట్రాక్టు ఉద్యోగులను ఐదు సంవత్సరాలు దాటితే రెగ్యులర్ చేయాలని కోర్టులే నిర్ణయిస్తుంటే ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారని ఎన్ హెచ్ ఎం జేఏసీ నేత పుట్ట మహేందర్ అన్నారు

ఉప్పల్ బాగాయత్‌లో హెచ్‌పీ గ్యాస్ గోదాం కార్యకలాపాలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

- భారీ లారీల లోడింగ్, అన్‌లోడింగ్ శబ్దాలతో సతమతమవుతున్న స్థానికులు
- రెండేళ్లుగా ఫిర్యాదులు చేస్తున్నా స్పందించని అధికారులు!
- డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, కలెక్టరేట్ ప్రజావాణిలోనూ ఫిర్యాదులు
- ప్రజల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.. అయినా పరిష్కారం శూన్యం

ఉప్పల్ బాగాయత్, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్): ఉప్పల్ బాగాయత్ ప్రాంతంలోని హెచ్‌పీ గ్యాస్ గోదాం కార్యకలాపాలు స్థానిక నివాసితులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ గోదాం వద్దకు నిత్యం భారీ లారీలు వచ్చి వెళ్లడం, వాటి ద్వారా సరుకులను లోడింగ్, అన్‌లోడింగ్ చేసే సమయంలో పెద్ద ఎత్తున శబ్దాలు రావడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. గత రెండేళ్లుగా ఈ సమస్యను అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

----రెండేళ్లుగా ఫిర్యాదులు.. అయినా పట్టించుకోని అధికారులు!

బాగాయత్ ప్రాంతంలో హెచ్‌పీ గ్యాస్ గోదాం కార్యకలాపాల కారణంగా ఏర్పడుతున్న శబ్ద కాలుష్యంతో స్థానికులు ప్రశాంతంగా ఉండలేకపోతున్నారని కాలనీవాసులు పేర్కొంటున్నారు. భారీ లారీల రాకపోకలు, నిరంతరం జరిగే లోడింగ్, అన్‌లోడింగ్ కార్యకలాపాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ఈ సమస్యపై గత రెండేళ్లుగా పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

----డిప్యూటీ కమిషనర్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ - ప్రజావాణి వరకు..

సమస్య పరిష్కారం కోసం బాగాయత్ వాసులు పలుమార్లు జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలోనూ ఫిర్యాదులు సమర్పించినట్లు తెలిపారు. అయినప్పటికీ తమ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో స్థానికులు నిరాశకు గురవుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

----ప్రజలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

బాగాయత్ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పందించి, స్థానికులకు అండగా నిలిచారని కాలనీవాసులు తెలిపారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు కూడా చేసినట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధి స్థాయిలో సమస్య అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

-----శాశ్వత పరిష్కారం చూపాలని బాగాయత్ వాసుల డిమాండ్

ప్రజల నివాస ప్రాంతంలో ఇలాంటి కార్యకలాపాల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు తక్షణమే గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. హెచ్‌పీ గ్యాస్ గోదాం వద్ద జరుగుతున్న లోడింగ్, అన్‌లోడింగ్ కార్యకలాపాల వల్ల ఏర్పడుతున్న శబ్ద సమస్యను పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. రెండేళ్లుగా కొనసాగుతున్న సమస్యకు ఇప్పటికైనా అధికారులు ముగింపు పలికి, బాగాయత్ నివాసితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా శ్రీకాంత్ గోరిగె నియామకం

--- పార్టీ బలోపేతానికి, యువతను చేరువ చేసేందుకు కృషి చేస్తా: శ్రీకాంత్ గోరిగె



ఉప్పల్, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్): భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మేడ్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన శ్రీకాంత్ గోరిగె తనకు ఈ బాధ్యత అప్పగించిన పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన నాయకుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, బీజేపీ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరిగె కృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఆత్మకూరి శ్రీనాథ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహంకాళి లక్ష్మణ్, ఉప్పల్ అసెంబ్లీ నాయకుడు రావుల బాలకృష్ణ గౌడ్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు యువతను బీజేపీకి మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానని శ్రీకాంత్ గోరిగె తెలిపారు. యువతలో పార్టీ పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, సంస్థాగతంగా బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

విజయవాడ మేయర్ అభ్యర్థి ఏబీ వెంకటేశ్వరరావుకు క్రైస్తవ, దళిత సంఘాల బహిరంగ మద్దతు

- గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపు
- రాజకీయ ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి

విజయవాడ, అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్): విజయవాడ నగర మేయర్ అభ్యర్థి ఏబీ వెంకటేశ్వరరావు, ఐపీఎస్‌కు పలు క్రైస్తవ, దళిత సంఘాలు బహిరంగ మద్దతు ప్రకటించాయి. క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సహకారంతో విజయవాడ నగరంలోని దళిత, దళిత క్రైస్తవ, బీసీ–సీ క్రైస్తవ సంఘాలు, వివిధ చర్చిలు, పాస్టర్ ఫెలోషిప్‌ల ప్రతినిధులు ఏకాభిప్రాయంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాయి. మేయర్ అభ్యర్థి ఏబీ వెంకటేశ్వరరావుకు కేటాయించిన గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేయాలని క్రైస్తవ ఓటర్లకు పిలుపునిచ్చాయి. నవంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో క్రైస్తవ ఓటర్లు చర్చి ప్రార్థనలకు ముందు లేదా ప్రార్థనలు ముగిసిన అనంతరం తమ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సంఘాల ప్రతినిధులు కోరారు. ఎలాంటి రాజకీయ పార్టీల ఒత్తిళ్లకు, ప్రలోభాలకు గురికాకుండా తమ మనసాక్షి ప్రకారం నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. విజయవాడ నగర అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణ, మత స్వేచ్ఛకు ప్రాధాన్యమిచ్చే స్వతంత్ర అభ్యర్థి ఏబీ వెంకటేశ్వరరావుకు దళిత, బీసీ–సీ, మైనారిటీ, దళిత క్రైస్తవ ఓటర్లు మద్దతు తెలపాలని సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. మద్దతుపై ప్రత్యేక పత్రికా సమావేశంఏబీ వెంకటేశ్వరరావుకు మద్దతు ప్రకటిస్తూ నగరంలోని పలు క్రైస్తవ సంఘాలు, పాస్టర్ ఫెలోషిప్‌లు, ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘాల సమాఖ్య, క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ప్రత్యేక పత్రికా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు బిషప్‌లు, పాస్టర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఇండియన్ క్రిస్టియన్ సెక్యులర్ పార్టీకి చెందిన కె. సొలొమోను రాజు, ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘాల సంక్షేమ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బిషప్ కెన్నెడీ, క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా విజయవాడ సిటీ కమిటీ ఇన్‌చార్జ్ జెరూసలేం మత్తయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సమాఖ్య ప్రతినిధి మట్ట ప్రభాత్ కుమార్, విజయవాడ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు పాస్టర్ నెహెమ్యా, చైర్మన్ రెవరెండ్ జాన్ పాల్, క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బిషప్ జాన్ కెన్నెడీ, ఇండియన్ క్రిస్టియన్ సెక్యులర్ పార్టీ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ కె. సాల్మన్ రాజ్‌తో పాటు పలువురు బిషప్‌లు, పాస్టర్లు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు. మేయర్ అభ్యర్థికి తమ సంఘాల తరఫున ప్రకటించిన మద్దతును ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఓటర్లు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు.

మీ గళం.. మా కలం..!
నమస్తే హైదరాబాద్
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237

రూ.4.63 కోట్లతో అభివృద్ధి పనులకు.

ఎమ్మెల్యే గాంధీ,మాజీ కార్పొరేటర్ రాగం శంకుస్థాపన

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ :
శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రూ.4.63 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుక్రవారం తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి గురువారం ఆయా ప్రాంతాల్లో పనులకు శ్రీకారం చుట్టారు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా దూబె కాలనీ, డొయన్స్ కాలనీ, అలిండ్ ఎంప్లాయిస్ హౌసింగ్ కాలనీ, అలిండ్ కాలనీ, మసీదు బండ, ప్రభుపాద లేఅవుట్, శిల్పా వ్యాలీ, సెంట్రల్ పార్క్ ఫేజ్-1, స్ప్రింగ్ వ్యాలీ, టీజీహెచ్‌బీ హౌసింగ్ బోర్డు కాలనీల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టనున్నారు.అదేవిధంగా రూ.1.20 కోట్లతో గచ్చిబౌలి డివిజన్‌లో అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి గుల్మోహర్ పార్క్, నేతాజీ నగర్, డాక్టర్స్ కాలనీల్లో పలు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాలనీల్లో రహదారుల సదుపాయాలు మెరుగుపరచడంతో పాటు పార్కులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. స్మశాన వాటికల్లో ప్రహరీ గోడలు, స్నానపు గదులు, విశ్రాంతి గదులు నిర్మించి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. వృద్ధులు, పిల్లలు, వాకింగ్ చేసేవారికి అనువుగా పార్కులను అభివృద్ధి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మారబోయిన రాజు యాదవ్, గౌరవ అధ్యక్షుడు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ ఐసీఏఆర్-ఐఐఆర్ఆర్‌లో రైతు దినోత్సవం

- వ్యవసాయ దిగుబడినిపెంపొందించే ఆవిష్కరణాత్మక పరిశోధనలు చేపట్టాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 30(నమస్తే హైదరాబాద్)
పర్యావరణాన్ని, మానవ ఆరోగ్యాన్ని కాపాడుతూనే రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా వినూత్న ఆలోచనలు, మెరుగైన సాగు పద్ధతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా కొత్త వంగడాలను అభివృద్ధి చేయాలని వ్యవసాయ పరిశోధకులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు.హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని ఐసీఏఆర్--భారత వరి పరిశోధనా సంస్థ (ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్)లో నిర్వహించిన రైతు దినోత్సవాలకు ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. పీఎం-కిసాన్ పథకం 24వ విడత నిధులు విడుదలైన నేపథ్యంలో పీఎం-కిసాన్ ఉత్సవ్ దివస్‌ను కూడా ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు. ప్రధానమంత్రి దార్శనికత అయిన వికసిత్ భారత్--2047 సాధనలో రైతులు ముఖ్యమైన పాత్రను పోషిస్తున్నారని అన్నారు. తెలంగాణలో కీలకమైన సంస్థ అయిన ఐసీఏఆర్... వ్యవసాయ పరిశోధనా రంగంలో విశేష సేవలందిస్తోందని కొనియాడారు. రైతులు మరింత సమర్థంగా పంటలు సాగు చేసేందుకు, పంట నష్టాలను తగ్గించుకునేందుకు ఐసీఏఆర్ లాంటి పరిశోధన సంస్థలు కొత్త వంగడాలను అభివృద్ధి చేస్తున్నాయన్నారు.దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, ఒత్తిడి పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు పరిశోధనలను, ఆవిష్కరణలను నిరంతరం కొనసాగించాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు.రైతులకు ఆర్థిక సాయాన్ని అందించడంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం--కిసాన్) పోషిస్తున్న పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు. ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు, పరిశోధకుల సలహాలను, సూచనలను పాటించాలని రైతులకు మంత్రి సూచించారు. ఉత్పాదకతను, దిగుబడులను పెంచుకోవడానికి శాస్త్రీయ మార్గదర్శకాలు, మెరుగైన సాగు పద్ధతులను అనుసరించాలని స్పష్టం చేశారు.ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ ప్రసాద్ ప్రారంభోపన్యాసం చేశారు. వ్యవసాయ దిగుబడిని, పంట ఆరోగ్యాన్ని, ఆదాయాన్ని పెంచడంలో రైతుకు తోడ్పడేలా సంస్థ చేపడుతున్న పరిశోధన కార్యక్రమాల గురించి వివరించారు.అనంతరం శాస్త్రవేత్తలతో రైతులు ముచ్చటించారు. ఇందులో భాగంగా ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు కొత్తగా అభివృద్ధి చేసిన వరి వంగడాలతో పాటు పలు నూతన ఆవిష్కరణలను ప్రదర్శించారు. క్రిమిసంహారక మందుల సరైన వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అడిగిన సందేహాలకు సమాధానాలిచ్చారు. ప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటీ (పీఈఎస్) ఎన్జీవో ప్రతినిధి శ్రీమతి జయశ్రీ, ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ ఎం శ్రీనివాస్ ప్రసాద్, ఐసీఏఆర్--ఐఐఆర్ఆర్ సంస్థకు చెందిన ఇతర ప్రతినిధులు, సుమారు 200 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవాలి

గజ్వేల్ ట్రాఫిక్ పోలీసులకు సీపీ సాధన రష్మీ పెరుమాళ్ సూచనలు

గజ్వేల్, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్):
గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ సాధన రష్మీ పెరుమాళ్ ట్రాఫిక్ పోలీసులకు సూచించారు. శుక్రవారం ఆమె గజ్వేల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించిన సీపీ కార్యాలయానికి సంబంధించిన రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడి విధి నిర్వహణ వివరాలు, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో గజ్వేల్ ఏసీపీ కోణం నరసింహులు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ట్రాఫిక్ ఎస్ఐ నీరేష్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి

నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యాలు కల్పించాలి
అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్):
సిద్దిపేట పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న తాగునీటి సరఫరా అభివృద్ధి పనులను పురపాలక పరిపాలన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. తొలుత పట్టణంలోని ఎర్రచెరువు వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన అధికారులు, అనంతరం గాడిచెర్లపల్లిలో పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు నిర్మిస్తున్న నీటి నిల్వ ట్యాంకు పనులను పర్యవేక్షించారు. పనుల్లో వేగం పెంచి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను రాజేశ్వర్ ఆదేశించారు. అనంతరం పటేల్ నగర్ కాలనీ ప్రజలకు తాగునీటిని అందించేందుకు అమృత్ 2.0 పథకం కింద చేపడుతున్న పైపుల నిర్మాణ పనులను పరిశీలించారు. పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా చేపడుతున్న పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య శాఖ ఉప ఇంజినీర్ మహేష్, మున్సిపల్ సహాయ ఇంజినీర్ పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను ఉల్లంఘించే వైద్య సంస్థలపై నిబంధనల ప్రకారం చర్యలు కొనసాగుతాయి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ఆనంద్



మేడ్చల్ జిల్లా (నమస్తే హైదరాబాద్) :
ప్రజారోగ్యం, రోగుల భద్రత విషయంలో రాజీ పడకుండా, చట్టాలను ఉల్లంఘించే వైద్య సంస్థలపై నిబంధనల ప్రకారం చర్యలు కొనసాగుతాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ స్పష్టం చేస్తోంది. ప్రజలకు పారదర్శకమైన వైద్య సేవలు అందేలా తనిఖీలు నిరంతరం కొనసాగనున్నాయి.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా, వైద్య రంగంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా. కె. ఆనంద్ కఠినంగా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం పలు వైద్య సంస్థల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అనుమతులు, వైద్య పరికరాల వినియోగం, సిబ్బంది వివరాలు, చట్టబద్ధమైన ధ్రువపత్రాలు తదితర అంశాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా కూకట్పల్లిలోని ట్రిశూల్ డయాగ్నస్టిక్స్‌కు సంబంధించిన ప్రాంగణంలో పలు లోపాలు అధికారుల దృష్టికి వచ్చాయి. మెడిని కాస్మెటిక్ సర్జరీ క్లినిక్ పేరుతో ఉన్న అనుమతులకు, ట్రిశూల్ పేరుతో నిర్వహిస్తున్న డయాగ్నస్టిక్ సేవలకు మధ్య వ్యత్యాసాలు ఉన్నట్లు గుర్తించారు. సిబ్బంది వివరాలు, సిబ్బంది జాబితా, కాలుష్య నియంత్రణకు సంబంధించిన ధ్రువపత్రాలు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ పత్రాలను పరిశీలించగా, అవసరమైన వివరాలు సమర్పించడం లో లోపాలు ఉన్నట్లు గుర్తించి అదేవిధంగా, ప్రాంగణంలో టీఎంటీ, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రంతో పాటు ఎక్స్‌రే యంత్రం, ఇతర వైద్య పరికరాలు ఉన్నట్లు తనిఖీల్లో గుర్తించారు. పీసీపీఎన్‌డీటీ చట్టం నిబంధనలకు సంబంధించి తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్న నేపథ్యంలో స్కానింగ్ యంత్రాన్ని సీజ్ చేసినట్లు తనిఖీ వివరాలు వెల్లడిస్తున్నాయి. ఈ వ్యవహారంలో చట్టప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నారు. గెలాక్సీ లేజర్ సర్జరీ ఆసుపత్రిలో నిర్వహించిన తనిఖీల్లో, ఆసుపత్రికి సంబంధించిన తాత్కాలిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ గడువు 23 ఏప్రిల్ 2026తో ముగిసినట్లు గుర్తించారు. ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన పూర్తి పత్రాలను తనిఖీ సమయంలో సమర్పించడంలో విఫలమైనట్లు అధికారులు పేర్కొన్నారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ధ్రువపత్రం, కాలుష్య నియంత్రణ పత్రాలు, రోగులకు అందుబాటులో ఉంచాల్సిన చికిత్సా ధరల పట్టిక వంటి అంశాల్లోనూ లోపాలు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. వైద్య ఆరోగ్య శాఖ తనిఖీల్లో భాగంగా వీఎంఆర్ హాస్పిటల్స్, మెటర్నిటీ (ఓబీజీ) అండ్ సర్జికల్ సెంటర్‌లోనూ పీసీపీఎన్‌డీటీ చట్టానికి సంబంధించిన అంశాలను పరిశీలించా రు. తనిఖీ వివరాల ప్రకారం, అల్ట్రాసౌండ్ యంత్రంపై స్కానింగ్ కార్యకలాపాలను గుర్తించిన అధికారులు, సంబంధిత నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో యంత్రాన్ని సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఆసుపత్రికి షోకాజ్ నోటీసు జారీ చేశారు.గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను నిషేధించే పీసీపీఎన్‌డీటీ చట్టం నిబంధనలను ప్రతి వైద్య సంస్థ తప్పనిసరిగా పాటించాలి. అలాగే, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం (జజూూ) ప్రకారం అవసరమైన రిజిస్ట్రేషన్, అనుమతులు, సిబ్బంది వివరాలు, ఇతర రికార్డులను నిర్వహించడం వైద్య సంస్థల బాధ్యత. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై చట్టప్రకారం చర్యలు తీసుకునేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కట్టుబడి ఉంది.వైద్య సేవలు పొందే ప్రతి రోగికి పారదర్శకమైన సేవలు, చికిత్సకు సంబంధించిన సరైన సమాచారం, అందుబాటులో ఉన్న సేవలు మరియు వాటి ధరల వివరాలు తెలుసుకునే హక్కు ఉంది. ఆసుపత్రుల్లో అనుమతులు, రిజిస్ట్రేషన్, పరిశుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ లేదా స్కానింగ్ సేవలకు సంబంధించిన నిబంధనల ఉల్లంఘనలు కనిపించినా, వైద్య సేవల్లో నిర్లక్ష్యం లేదా ఇతర అవకతవకలు ఎదురైనా ప్రజలు మౌనంగా ఉండాల్సిన అవసరం లేదు.తమకు ఎదురైన సమస్యలు, గుర్తించిన లోపాలు లేదా నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించిన వివరాలను ఆధారాలతో సహా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయానికి లిఖితపూర్వక ఫిర్యాదు ద్వారా లేదా ఇమెయిల్ ద్వారా తెలియజేయవచ్చు. అందిన ఫిర్యాదులను సంబంధిత నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన చర్యలు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారు అని తెలిపారు.

దేవరుప్పుల మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలి

- నీళ్లు అడుగుతే కేసులు పెడతారా.. ఎమ్మెల్యే పై మండిపడ్డ జిల్లా సీనియర్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి
- రైతుల పాపం కాంగ్రెస్ నాయకులకు తప్పకుండా తగులుతుంది.. పల్లా సుందర్ రాంరెడ్డి

జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)
దేవరుప్పుల మండలంలో కరువు పరిస్థితులపై బిఆర్ఎస్ పార్టీ త్రీవ ఆగ్రహం వ్యక్తం చేసింది. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ జిల్లా సీనియర్ నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి ఆధ్వర్యంలో. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సీనియర్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ. మండలంలో ఎండిపోతున్న పంటలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పల్లా సుందర్ రాంరెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో దేవరుప్పుల మండలం లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. రైతులు సాగునీరు అడిగితే వారిపై కేసులు పెట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి రైతుల కష్టాలను గాలికోదిలేసి ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆయన విమర్శించారు. మాపై ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదని. రైతుల హక్కుల కోసం ప్రాణాలైనా అర్పిస్తామని హెచ్చరించారు. పక్క నియోజకవర్గంలో అందుతున్న నీటి సరఫరాను చూసైనా స్థానిక ప్రజా ప్రతినిధులు సోయి తెచ్చుకోవాలని అన్నారు. ఇప్పటికైనా దేవరుప్పుల మండలాన్ని వెంటనే కరువు మండలంగ ప్రకటించి. రైతాంగాన్ని ఆదుకోకపోతే కాంగ్రెస్ నాయకుల పై ప్రజల ఆగ్రహం తప్పదని త్రివ్ర హెచ్చరికలు జారీ చేశారు. రైతులు సాగునీరు లేక పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పట్టించుకోకపోవడం చాలా బాధాకర విషయమని అన్నారు. రైతుల పొలాలకు నీళ్లు వచ్చేదాకా ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని నిలదీస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, కొత్త జలంధర్ రెడ్డి, హనుమంతు, వంగ అర్జున్, బస్వ వెంకన్న, కారు పోతుల బిక్షపతి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు,

నమస్తే హైదరాబాద్" ఎఫెక్ట్

- నమస్తే హైదరాబాద్ కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు
- ముర్షద్ గడ్డలో కుక్కల బెడదకు చెక్ పెట్టిన మున్సిపల్ సిబ్బంది
- 'నమస్తే హైదరాబాద్' కు కృతజ్ఞతలు తెలిపిన ముర్షద్ గడ్డ ప్రజలు

నమస్తే హైదరాబాద్
29 Oct 2026 - Page 3
https://www.namasthehyderabad.com/clip/18371

ముర్షద్ గడ్డలో కుక్కల బెడద

- ఇటీవల పలువురు చిన్నారులను గాయపరిచిన కుక్కలు
- బయటకు రావాలంటేనే జంకుతున్న వృద్ధులు, పిల్లలు
- పట్టించుకోని పొలిటికల్ లీడర్స్
- కుక్కల బారి నుండి కాపాడాలని కోరుతున్న స్థానికులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 28 (నమస్తే హైదరాబాద్): సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల ముర్షద్ గడ్డ 28వ వార్డులో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఎప్పుడు చూసినా 20 నుంచి 30 కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇటీవల కాలంలో పలువురు చిన్నారులను కుక్కలు గాయపరిచాయి. చిన్నారుల కుటుంబీకులు వారిని ఆసుపత్రికి తీసుకెళ్లి ఆంటీ రేబిస్ ఇంజక్షన్లను వివిధ డోసులను వేయించారు. కుక్కల గుంపులను చూసి వృద్ధులు, చిన్నారులు ఇండ్లలో నుండి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఇటీవల కొన్నిచోట్ల కుక్కలు ఇండ్లలోకి సైతం చొరబడి భయపెడుతున్నాయి. వివిధ పార్టీల రాజకీయ నాయకులకు వారి రాజకీయాలు తప్ప స్థానికంగా ఉన్న కుక్కల బెడద కనిపించడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వార్డులోని గల్లీలలో పరిశీలిస్తే మనుషులు, చిన్న పిల్లల కంటే కుక్కలే ఎక్కువగా కనిపిస్తున్నాయని వాపోతున్నారు. ప్రతీరోజు ఉదయం సాయంత్రం అనే తేడా లేకుండా కుక్కలు వాహనదారులను, పాదచారులను అడ్డుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, ఈ ప్రాంతంలో చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఉన్నారని, కుక్కలు ఎప్పుడు ఎవరిని కరుస్తాయో అని భయంగా ఉందని, కుక్కలు ఎవ రిని గాయపరచక ముందే దయచేసి వివిధ పార్టీల పొలి టికల్ లీడర్లు తమ రాజకీయాలను పక్కన పెట్టి సంబంధిత శాఖ అధికారుల ద్వారా కుక్కలను నియంత్రించేందుకు కృషిచేసి స్థాని క ప్రజల్లో విశ్వాసం, నమ్మకం పెంచుకోవాలని కోరుతున్నారు.

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్):
సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో గల ముర్షద్ గడ్డ 28వ వార్డులో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని గురువారం ప్రచురించిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. శుక్రవారం సిబ్బందిని పురమాయించి ముర్షద్ గడ్డలో పర్యటించి వీధి కుక్కలను జాలీలతో బంధించి వాహనంలో సురక్షిత ప్రాంతానికి తరలించారు. ముర్షద్ గడ్డలో ఎప్పుడు చూసినా 20 నుంచి 30 కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఇటీవల కాలంలో పలువురు చిన్నారులను కుక్కలు గాయపరిచాయని, చిన్నారుల కుటుంబీకులు వారిని ఆసుపత్రికి తీసుకెళ్లి ఆంటీ రేబిస్ ఇంజక్షన్లను వివిధ డోసులను వేయించారని 'నమస్తే హైదరాబాద్' పత్రికలో కుక్కల సమస్యపై కథనం ప్రచురించి సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'నమస్తే హైదరాబాద్' దిన పత్రిక యాజమాన్యానికి, విలేకరులకు ముర్షద్ గడ్డ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంగ్ల పదజాలంపై పట్టు సాధించేందుకు స్పెల్లింగ్ బీ పరీక్ష

అంబిటస్ పాఠశాలలో 73 మంది విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్):
విద్యార్థుల్లో ఆంగ్ల పదజాల పరిజ్ఞానాన్ని, ఉచ్చారణ నైపుణ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో సిద్దిపేటలోని అంబిటస్ పాఠశాలలో స్పెల్లింగ్ బీ పరీక్ష నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎడ్ల జ్యోతి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షలో 73 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పరీక్షకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు గత నెల రోజులుగా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. దసరా సెలవుల్లోనూ ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు తగిన తర్ఫీదు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఎడ్ల జ్యోతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్పెల్లింగ్ బీ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో కొత్త ఆంగ్ల పదాలపై అవగాహన పెరగడంతో పాటు, క్లిష్టమైన పదాలను నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. పదాలను స్పష్టంగా పలకడం, వాటి అక్షరక్రమాన్ని గుర్తుంచుకోవడం వంటి నైపుణ్యాలు మెరుగు పడతాయని పేర్కొన్నారు. అలాగే, పలువురి సమక్షంలో వేదికపై నిలబడి సమాధానాలు చెప్పడం ద్వారా విద్యార్థుల్లో భయం తొలగి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని వివరించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు అంబిటస్ పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, ఉప ప్రధానాచార్యులు విజయ భాస్కరరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టాలి

- జలసిరి పనులను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి రవీందర్
- కరువు పరిస్థితులను ఎదుర్కొనేలా నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలి

దుబ్బాక, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్):
భవిష్యత్తులో ఎదురయ్యే కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ సూచించారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా దుబ్బాక మండలం రామక్కపేటలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలి కల పాఠశాలలో నిర్మిస్తున్న బోరు బావుల రీఛార్జి పిట్లు, వర్షపు నీటి సేకరణ నిర్మాణాలు (రూఫ్‌టాప్ హార్వెస్టింగ్), డ్రెయిన్లు, ఇంకుడు గుంతల పనులను పరిశీలించారు. అదేవిధంగా వివిజి రాంజీ పథకం కింద గ్రామంలో చేపడుతున్న నీటి కుంట (ఫామ్ పాండ్) పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా ఒడిసిపట్టి భూమిలోకి ఇంకేలా చూడాలని సూచించారు. కరువు పరిస్థితులు ఎదురైన సమయంలోనూ ఉపాధి కూలీలకు పనులు కల్పించేలా నీటి సంరక్షణ పనులను పెద్దఎత్తున చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామంలో జలసిరి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్న సర్పంచ్, గ్రామ పాలకవర్గాన్ని అభినందించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన మరిన్ని పనులకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లలితాకుమారి సర్పంచ్ కొండ విఠోభ, ఎంపీవో నరేశ్‌కుమార్, ఏపీవో స్వప్న, గ్రామ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన బిజెపి పార్టీ మండల యువ మోర్చా అధ్యక్షుడిగా మూడ అన్వేష్

బిజెపి పార్టీని మండలంలో ముందుకు తీసుకెళ్తా మూడ అన్వేష్

జనగాం జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):
దేవరుప్పుల మండలం ధర్మ గడ్డ తండ గ్రామానికి చెందిన బిజెపి పార్టీ కార్యకర్త అంచలంచలుగా ఎదిగి మండలంలో కార్యకర్తగా పని చేసుకుంటూ ధర్మగడ్డ తండా గ్రామ బూత్ అధ్యక్షుడిగా పనిచేసి. గ్రామ పార్టీ అధ్యక్షుడిగా. మండల ఎస్టీ మోర్చ అధ్యక్షులుగా కొనసాగించి. శుక్రవారం నూతనంగా బిజెపి పార్టీ మండల యువ మోర్చ అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకున్న మూడ అన్వేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ. బిజెపి పార్టీ మండల యువ మోర్చ అధ్యక్షుడిగా ఇచ్చినందుకు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లేగ రామ్మోహన్ రెడ్డి. జిల్లా అధ్యక్షుడు రమేష్ కు, జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్ కుమార్ కు. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మండల బిజెపి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని. బిజెపి పార్టీ కోసం యువ నాయకులను ముందడుగు వేసే విధంగా ముందుకు తీసుకెళ్తానని మూడ అన్వేష అన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎంఎస్ జాక్ ఆధ్వర్యంలో నిరసన

దుబ్బాక, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్):
మోడల్ స్కూల్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఐదు రోజుల ఉద్యమ కార్యాచరణ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా భాగంగా మొదటి రోజు శుక్రవారం నిరసన కార్యక్రమం తెలంగాణ మోడల్ స్కూల్ లచ్చపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులందరూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి, తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లను ప్రకటించారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా 010 పద్దు ద్వారా నెలవారీ వేతనాలు చెల్లించాలని, మరణించిన ఉపాధ్యాయుల అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు కల్పించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ నిబంధనల ప్రకారం తగిన పదోన్నతులు కల్పించాలని, అర్హులైన టీజీటీ ఉపాధ్యాయులకు నిబంధనల ప్రకారం నోషనల్ ప్రయోజనాలు మంజూరు చేయాలని, హెచ్బిటి టీచర్ల జీతాలు పెంచాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఈ సమస్యలను ప్రభుత్వం గుర్తించి, తక్షణమే పరిష్కరించాలని ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు. 317 జీవో వెంటనే అమలు చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పేర్మినెంట్ చేయాలని, ఎమ్మెస్ జాక్ ప్రకటించిన ఐదు రోజుల ఉద్యమ కార్యాచరణలో భాగంగా తదుపరి దశల్లో మండల, జిల్లా, ప్రజాప్రతినిధుల స్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఎంఎస్ లచ్చపేట ఉపాధ్యాయ బృందం ఐక్యంగా పాల్గొని డిమాండ్లకు మద్దతుగా నిరసన వ్యక్తం చేసింది.

హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం - పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ :బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం హైదరాబాద్ నగరంపై పడింది. మధ్యాహ్నం వరకు మామూలుగానే ఉన్నా, సాయంత్రం 5 గంటల నుంచి దట్టమైన మబ్బులు కమ్ముకొని ఉరుములు, మెరుపులతో నగరమంతటా వర్షం కురిసింది. చాలారోజుల తరువాత కురిసిన ఈ వర్షం నగరవాసులను ఇబ్బందులు పెట్టింది. గాలివానకు విద్యుత్ నిలిచిపోవడంతో పాటు రహదారులపై నీరు చేరి వాహనదారులకు నరకం చూపించింది. భాగ్యనగరంలో సాధారణంగానే సాయంత్ర వేళ ఆఫీసులు, స్కూళ్లు, కాలేజీలు వదిలే సమయం కావడంతో మామూలుగానే రోడ్లు కిక్కిరిసి ఉంటాయి. దానికి తోడు ఈదురుగాలులు, వర్షం తోడవటంతో వాహనదారుల కష్టాలు రెట్టింపయ్యాయి. ముందుగా కాప్రా పరిధిలో మొదలైన వర్షం క్షణాల్లోనే నగరమంతటా విస్తరించింది. భారీ గాలులు, ఉరుములు, మెరుపులతో చాలా ప్రాంతాల్లో నగరవాసులను భయాందోళనలకు గురి చేసింది. ?బహదూర్?పురాలో అత్యధికంగా 80.5 మి.మీ వర్షపాతం నమోదైంది. మాదాపూర్‌లో 71.3 మి.మీ, జూబ్లీహిల్స్?లో60.3 మిల్లీమీటర్లు, చార్మినార్‌లో 55.8 మి.మీ, కూకట్?పల్లిలో 55.3 మి.మీ వర్షపాతం నమోదైంది. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో ఒక్కసారిగా కురిసిన వర్షానికి జనాలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఐటీ హబ్ అయిన మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం పరిసర ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం వల్ల రహదారులపైకి నీరు చేరడంతో వాహనాలు చాలా నెమ్మదిగా కదులుతున్నాయి.

న్యాయవాది ఇంటిపై దాడిని ఖండించిన బార్ అసోసియేషన్

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతి

భూపాలపల్లి, న్యాయవాది పైతర అజయ్ ఇంటిపై జరిగినట్లు పేర్కొన్న దాడిని భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటన నేపథ్యంలో అత్యవసర జనరల్ బాడీ సమావేశం నిర్వహించిన న్యాయవాదులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఒక కేసు ఆలస్యం కావడానికి తానే కారణమంటూ కొందరు వ్యక్తులు తన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి భౌతిక దాడికి పాల్పడ్డారని అజయ్ ఆరోపించారు. దాడిలో ఒక మున్సిపల్ కౌన్సిలర్ పాల్గొని నాయకత్వం వహించినట్లు బాధితుడు పేర్కొన్నారు.సమావేశం అనంతరం ఘటనను జిల్లా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లిన న్యాయవాదులు, జిల్లా ఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. దాడికి పాల్పడిన వారిపై వర్తించే చట్టాల కింద కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని, న్యాయవాదులు, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఘటనపై గణపురం పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే కేసు నమోదైనట్లు బార్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.న్యాయవాదులపై దాడులు వారి వృత్తి స్వేచ్ఛకు ముప్పు కలిగిస్తాయని సమావేశంలో పలువురు పేర్కొన్నారు. నిర్భయంగా వృత్తి బాధ్యతలు నిర్వర్తించే వాతావరణం కల్పించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదులు, వారి కుటుంబ సభ్యులపై దాడులు జరిగితే బార్ అసోసియేషన్ తరఫున ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు.

సర్వోత్తమ్‌రెడ్డిని గెలిపించాలి

మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషా శ్రీనివాస్ పిలుపు

వరంగల్, అక్టోబర్ 30:
వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్‌లోని పల్లవి ఆసుపత్రి ఎదుట శు క్రవారం పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. 34వ డివిజన్ అధ్యక్షుడు చిట్టిమల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు, వైద్యులు, ఉపాధ్యాయులు, వివిధ రంగాలకు చెందిన పట్టభద్రులు కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.శామంతుల ఉషా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టభద్రులు నవంబర్ 6లోపు తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని కోరారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావుల విజయ రామచందర్, పోలేపాక నరేందర్, మారేడుపాక హరికృష్ణ, కే.రాధిక, విజయలక్ష్మి, బిక్షపతి, పట్టూరి సుధాకర్, మధు, శ్రీధర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

కమలాపూర్‌లో ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి

కమలాపూర్, అక్టోబర్ 30: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రతిరోజూ ఓపీ సేవలకు ఎంతమంది వస్తున్నారని, రోగుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా అని వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురుషులు, మహిళల వార్డులు, ఓపీ నమోదు వివరాలను పరిశీలించారు. టీకాల గది, వైద్య రికార్డుల విభాగం, మందుల నిల్వ గదిని తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. చికిత్స కోసం వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మందుల నిల్వ, నిర్వహణ సక్రమంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా భూభారతి రీసర్వే

- రైతులు, భూ యజమానులు సర్వేలో అధికారులకు సహకరించాలి
- కలెక్టర్ కట్టా హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్):
భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి పథకం కింద భూముల రీ సర్వే చేపడుతోందని జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి తెలిపారు. శుక్రవారం గజ్వేల్ మండలం ఆరేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన భూభారతి భూముల రీ సర్వే అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి, రెండో విడతల్లో మొత్తం 103 గ్రామాల్లో భూముల రీ సర్వే పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ముందుగా చిన్న గ్రామాలను ఎంపిక చేసి, అక్కడి భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆరెపల్లి గ్రామంలో 656 ఎకరాల విస్తీర్ణంలో రీ సర్వే చేపడుతున్నామని, తొలుత ప్రభుత్వ భూములు, గ్రామ సరిహద్దులను గుర్తించిన అనంతరం పట్టా భూములను సర్వే చేస్తామని వివరించారు. అధునాతన రోవర్ యంత్రాల సహాయంతో అత్యంత కచ్చితత్వంతో, పారదర్శకంగా భూముల హద్దులను గుర్తిస్తామని పేర్కొన్నారు. గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్) ఆధారంగా సర్వే ప్రక్రియను పర్యవేక్షిస్తూ పకడ్బందీగా హద్దులు నిర్ణయిస్తామని తెలిపారు.

రోజుకు 35 నుంచి 40 ఎకరాల సర్వే లక్ష్యం

సర్వేయర్లు, గ్రామ పంచాయతీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో రోజుకు 35 నుంచి 40 ఎకరాల వరకు సర్వే నిర్వహిస్తారని కలెక్టర్ తెలిపారు. తమ భూముల సర్వే జరిగే సమయంలో రైతులు, భూ యజమానులు ప్రత్యక్షంగా పాల్గొని హద్దులను పరిశీలించాలని సూచించారు. సర్వేలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైతే తిరిగి సర్వే చేయించుకోవచ్చని స్పష్టం చేశారు. గ్రామంలో భూ సమస్యలు లేకుండా చేయడం, భూ యజమానులకు స్పష్టమైన హక్కులు కల్పించడం భూభారతి రీ సర్వే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు రైతులు, భూ యజమానులు అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ సంచాలకులు (సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్) సుదర్శన్, గజ్వేల్ తహసీల్దార్, గ్రామ సర్పంచ్, సర్వే అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు

- సిద్దిపేటలో 101 మందిపై కేసులు
- రూ.8.85 లక్షల జరిమానా.. తొమ్మిది మందికి జైలు శిక్ష..
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ ముత్యం రాజు హెచ్చరిక

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / అక్టోబర్ 30 (నమస్తే హైదరాబాద్):
మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై సిద్దిపేట ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా పట్టణ పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 83 మందితో పాటు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 18 మందిపై కేసులు నమోదు చేశారు. మొత్తం 101 కేసుల్లో రూ.8,85,000 జరిమానా విధించగా, మద్యం సేవించి వాహనాలు నడిపిన తొమ్మిది మందికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. సిద్దిపేట ట్రాఫిక్ సీఐ చెట్టుక్రింది ముత్యం రాజు తన సిబ్బందితో కలిసి నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన 83 మందిని ఐదు రోజుల వ్యవధిలో సిద్దిపేట ప్రత్యేక ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి

కాంతారావు ఎదుట హాజరుపరిచారు. కేసులను విచారించిన న్యాయమూర్తి ఇద్దరికి రెండు రోజుల చొప్పున, నలుగురికి మూడు రోజుల చొప్పున, ఇద్దరికి ఐదు రోజుల చొప్పున, మరొకరికి పది రోజుల జైలు శిక్ష విధించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించగా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 18 మందికి రూ.90,000 జరిమానా విధించారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ముత్యం రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనం నడిపే వ్యక్తి ప్రాణాలకే కాకుండా, రోడ్డుపై ప్రయాణించే ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేం దుకు ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే రూ.10 వేల జరిమానాతో పాటు జైలు శిక్ష వంటి చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే రూ.5 వేలు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపారు. ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని, వాహనదారులు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సీఐ ముత్యంరాజు సూచించారు.

ఢిల్లీ ప్రజాస్వామ్య పరిరక్షణ మహా ర్యాలీకి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులకు జెండా ఊపి ప్రారంభించిన బండి రమేష్.

నమస్తే హైదరాబాద్, అక్టోబర్ 30(కూకట్ పల్లి):
బీజేపీ ప్రభుత్వం ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకుని ప్రజల ఓటు హక్కులను కాలరాస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే చర్యలకు పాల్పడుతోందని నిరసిస్తూ, అగ్రనేత రాహుల్ గాంధీ సాగిస్తున్న ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటానికి మద్దతుగా నవంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ మరియు ఐ ఎన్ డి ఐ ఏ కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ మహా ర్యాలీలో పాల్గొనేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, తెలంగాణ ప్రభుత్వ కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి ప్రత్యేక బస్సుల్లో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ఢిల్లీకి బయలుదేరారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ఢిల్లీకి బయలుదేరిన ప్రత్యేక బస్సులకు బండి రమేష్ స్వయంగా జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఘనంగా సాగనంపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని

అన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యం, ఓటు హక్కు రక్షణే సంకల్పం, రాజ్యాంగ పరిరక్షణే మా పోరాటం అని తెలిపారు.

దేశంలోనే తొలిసారి తెలంగాణ పల్లెలకు బిగ్ మాస్టర్ ప్లాన్!

గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేసి రైజింగ్ తెలంగాణ 2047లో కీలక భాగస్వామ్యం చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దేశంలోనే మొదటిసారి ప్రతీ గ్రామపంచాయతీకి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక - జీపీఎస్?ఏపీ తయారు చేయాలని నిర్ణయించింది. గ్రామానికి సంబంధించిన సమగ్ర డేటా సేకరించి, ఐదేళ్ల అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ చేపట్టేలా గ్రామపంచాయతీకి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూల్స్ విడుదల చేసింది. ప్రణాళిక తయారీలో పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు బాధ్యతలు కేటాయించిన ప్రభుత్వం, అధికారులు సమాచారం

ఇవ్వకపోయినా, తప్పుడు వివరాలు ఇచ్చినా చర్యలు ఉంటాయని నిబంధనల్లో స్పష్టం చేసింది.గ్రామాల స్వయం సమృద్ధి, సమగ్ర వికాసమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రయత్నం ప్రారంభించింది. రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం పంచాయతీరాజ్ శాఖ నిబంధనలు ఖరారు చేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పంచాయతీరాజ్ చట్టం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, తెలంగాణ రైజింగ్ 2047 కు అనుగుణంగా గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలని సంకల్పించింది.

ఫిలిప్స్ విధ్వంసం.. అరుదైన ప్రపంచ రికార్డు సొంతం!

● భారత్‌పై పరుగుల వరద.. ఒకే ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన న్యూజిలాండ్ బ్యాటర్‌గా ఘనత

న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ గ్లెన్ ఫిలిప్స్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అరుదైన రికార్డును సృష్టించాడు. భారత్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి రికార్డుల పుస్తకాల్లో తన పేరును లిఖించుకున్నాడు. ముఖ్యంగా నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత బౌలర్లపై విరుచుకుపడిన ఫిలిప్స్ భారీ సిక్సర్లు, బౌండరీలతో అభిమానులను అలరించాడు. కేవలం 46 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేసి తన బ్యాటింగ్ సత్తాను చాటుకున్నాడు.నాలుగో టీ20లో ఫిలిప్స్ 49 బంతుల్లో 107 పరుగులు సాధించాడు. ఇందులో 10 సిక్సర్లు, 4 ఫోర్లు ఉన్నాయి. అతడి దూకుడుతో న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 259 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ క్రమంలో భారత్‌పై టీ20ల్లో అత్యధిక స్కోరు నమోదు చేసిన జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది.ఫిలిప్స్‌కు మరోవైపు మైఖేల్ బ్రేస్‌వెల్ అద్భుత సహకారం అందించాడు. బ్రేస్‌వెల్ కేవలం 25 బంతుల్లోనే 65 పరుగులు చేసి భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు కేవలం 41 బంతుల్లోనే 115 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దీంతో న్యూజిలాండ్ భారీ స్కోరు సాధించగలిగింది.ఈ సెంచరీతో ఫిలిప్స్ భారత్‌పై ఒక ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. నాలుగు మ్యాచ్‌ల్లో 92 సగటుతో 276 పరుగులు సాధించాడు. గతంలో వెస్టిండీస్ ఆటగాడు షాయ్ హోప్ భారత్‌పై సాధించిన 261 పరుగుల రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో ఇంగ్లండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ 229 పరుగులతో మూడో స్థానంలో, వెస్టిండీస్ ఆటగాడు షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 221 పరుగులతో నాలుగో స్థానంలో ఉన్నారు. అంతేకాకుండా ఫిలిప్స్ తన టీ20 అంతర్జాతీయ కెరీర్‌లో మూడో శతకాన్ని నమోదు చేశాడు. 46 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేయడం ద్వారా న్యూజిలాండ్ తరఫున అత్యంత వేగంగా టీ20 శతకాలు సాధించిన ఆటగాళ్ల జాబితాలోనూ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. భారత్‌పై ఫిలిప్స్ చూపిన ఈ విధ్వంసకర బ్యాటింగ్ ప్రదర్శన క్రికెట్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది.

టీ20 క్రికెట్‌లో రషీద్ ఖాన్ చరిత్ర..
200 వికెట్ల అరుదైన ఘనత!

పురుషుల అంతర్జాతీయ టీ20ల్లో ఈ మైలురాయిని అందుకున్న తొలి బౌలర్‌గా రికార్డు.. రెండో స్థానంలో ఇంగ్లండ్ బౌలర్ ఆదిల్ రషీద్

అఫ్ఘానిస్థాన్ స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అంతర్జాతీయ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. పురుషుల అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. జింబాబ్వేతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. జింబాబ్వే బ్యాటర్ తడివనాషే మరుమానిని తొమ్మిదో ఓవర్‌లో ఎల్బీడబ్ల్యూగా ఔట్ చేయడం ద్వారా రషీద్ తన 200వ వికెట్‌ను పూర్తి చేసుకున్నాడు.రషీద్ ఖాన్ తన 120వ అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లోనే ఈ అరుదైన మైలురాయిని చేరుకోవడం విశేషం. 2015లో అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేసిన ఆయన, తన అద్భుతమైన స్పిన్ బౌలింగ్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తక్కువ పరుగులు ఇస్తూ కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టడంలో రషీద్‌కు మంచి పేరుంది. ఇప్పటివరకు రెండు సార్లు ఐదు వికెట్ల ఘనత సాధించగా, 3 పరుగులకు 5 వికెట్లు పడగొట్టడం అతడి అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. **ఆదిల్ రషీద్‌కు అందనంత దూరంలో..**అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో రషీద్ ఖాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్ బౌలర్ ఆదిల్ రషీద్

171 వికెట్లతో రెండో స్థానంలో ఉండగా, హాంకాంగ్‌కు చెందిన ఎహ్సాన్ ఖాన్, న్యూజిలాండ్ బౌలర్ ఇష్ సోధీ చెరో 165 వికెట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో రషీద్ ఖాన్ రెండో స్థానంలో ఉన్న ఆదిల్ రషీద్ కంటే 29 వికెట్ల ఆధిక్యంలో నిలిచాడు. **బ్యాటింగ్‌లోనూ మెరిసిన రషీద్..** జింబాబ్వేతో జరిగిన ఈ మ్యాచ్‌లో రషీద్ బంతితోనే కాకుండా బ్యాట్‌తోనూ సత్తా చాటాడు. తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘానిస్థాన్ ఒక దశలో 38 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో అజ్మతుల్లా ఒమర్‌జాయ్ 50 బంతుల్లో 116 పరుగులతో అద్భుత శతకం సాధించగా, ఇజాజ్ అహ్మద్ అహ్మద్‌జాయ్ 27 బంతుల్లో 52 పరుగులు చేసి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు 142 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివర్లో కెప్టెన్ రషీద్ ఖాన్ కేవలం ఆరు బంతుల్లోనే అజేయంగా 25 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు సిక్సర్లు ఉండటం విశేషం.దీంతో అఫ్ఘానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 221 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్య ఛేదనలో జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా అజేయ శతకంతో పోరాడినప్పటికీ, ఆ జట్టు 202 పరుగులకే పరిమితమైంది. దీంతో అఫ్ఘానిస్థాన్ 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే అఫ్ఘానిస్థాన్ కైవసం చేసుకుంది. అటు బ్యాటింగ్‌లోనూ, ఇటు బౌలింగ్‌లోనూ రాణించిన రషీద్ ఖాన్ తన కెరీర్‌లో మరో మైలురాయిని అందుకుని క్రికెట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు.

నాలుగో టీ20లో న్యూజిలాండ్ ఘన విజయం

- భారత్‌పై 87 పరుగుల తేడాతో గెలుపు.. సిరీస్‌లో తొలి విజయాన్ని అందుకున్న కివీస్

ఆక్లాండ్: భారత్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్ అద్భుత విజయాన్ని అందుకుంది. గ్లెన్ ఫిలిప్స్ విధ్వంసకర శతకం, మైఖేల్ బ్రేస్‌వెల్ మెరుపు అర్ధశతకం, జాకబ్ డఫీ పదునైన బౌలింగ్‌తో కివీస్ జట్టు 87 పరుగుల భారీ తేడాతో భారత్‌ను ఓడించింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వరుసగా మూడు విజయాలు సాధించి ఆధిక్యంలో ఉన్న భారత్‌కు ఈ మ్యాచ్‌లో ఎదురుదెబ్బ తగిలింది. అయితే ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియా 3-1 ఆధిక్యంలో కొనసాగుతోంది.**ఫిలిప్స్, బ్రేస్‌వెల్ విధ్వంసం.. భారీ స్కోరు** టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తొలుత న్యూజిలాండ్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఆరంభంలోనే టిమ్ సీఫెర్ట్ (3), డారిల్ మిచెల్ (24) వికెట్లు కోల్పోయిన కివీస్‌ను ఫిన్ అలెన్ (31) ఆదుకున్నాడు. అనంతరం గ్లెన్ ఫిలిప్స్ భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్సర్లతో 107 పరుగులు సాధించి అద్భుత శతకాన్ని నమోదు చేశాడు. అతడికి మైఖేల్ బ్రేస్‌వెల్ అద్భుత సహకారం అందించాడు. కేవలం 25 బంతుల్లో 6 సిక్సర్లు, 4 ఫోర్లతో 65 పరుగులు చేసి భారత బౌలర్లను ఉక్కిరిబిక్కిరి చేశాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు కేవలం 41 బంతుల్లోనే 115 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దీంతో

న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 259 పరుగుల భారీ స్కోరు సాధించింది. భారత్‌పై టీ20ల్లో ఒక జట్టు సాధించిన అత్యధిక స్కోరుగా ఇది నిలిచింది.**ఆరంభంలోనే కుప్పకూలిన భారత్** 260 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టుకు ఆరంభంలోనే షాక్ తగిలింది. న్యూజిలాండ్ పేసర్ జాకబ్ డఫీ తొలి ఓవర్‌లోనే సంజూ శాంసన్, ఇషాన్ కిషన్‌లను పెవిలియన్‌కు పంపి భారత్‌ను దెబ్బతీశాడు. అనంతరం వికెట్లు వరుసగా పడిపోవడంతో భారత జట్టు లక్ష్య ఛేదనలో వెనుకబడింది. అభిషేక్ శర్మ 27, శ్రేయస్ అయ్యర్ 22, నితీశ్ కుమార్ రెడ్డి 28, తిలక్ వర్మ 35 పరుగులు చేసినప్పటికీ జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు. న్యూజిలాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 172 పరుగులకే పరిమితమైంది.**డఫీ పదునైన బౌలింగ్.. కివీస్‌కు ఊరట** న్యూజిలాండ్ పేసర్ జాకబ్ డఫీ అద్భుత బౌలింగ్‌తో భారత బ్యాటర్లను కట్టడి చేశాడు. నాలుగు ఓవర్లలో 23 పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ సాంట్నర్ కూడా కీలక వికెట్లు తీసి భారత పతనాన్ని వేగవంతం చేశాడు. దీంతో న్యూజిలాండ్ 87 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. వరుసగా మూడు ఓటముల తర్వాత కివీస్‌కు ఈ గెలుపు ఊరటనిచ్చింది. మరోవైపు భారత్‌కు న్యూజిలాండ్ గడ్డపై టీ20ల్లో ఉన్న అజేయ విజయాల పరంపరకు తెరపడింది. ఐదో, చివరి టీ20 మ్యాచ్ నవంబర్ 1న హామిల్టన్‌లో జరగనుంది.

అండర్-19 ఆసియా కప్‌కు
భారత జట్టు ప్రకటన

● జట్టులో సెహ్వాగ్, ద్రవిడ్ తనయులు..

కెప్టెన్‌గా లక్ష్య రాయ్‌చందానీ

న్యూఢిల్లీ: అండర్-19 ఆసియా కప్ 2026 టోర్నమెంట్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించింది. ఈ జట్టులో భారత క్రికెట్ దిగ్గజాలు వీరేంద్ర సెహ్వాగ్, రాహుల్ ద్రవిడ్ తనయులు ఆర్యవీర్ సెహ్వాగ్, అన్వయ్ ద్రవిడ్ చోటు దక్కించుకోవడం విశేషం. నవంబర్ 5 నుంచి 14 వరకు ఒమన్‌లోని మస్కట్ వేదికగా ఈ టోర్నీ జరగనుంది. భారత జట్టుకు లక్ష్య రాయ్‌చందానీ కెప్టెన్‌గా, యశ్వర్ధన్ సింగ్ చౌహాన్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.**మెరుగైన ప్రదర్శనతో జట్టులో చోటు** ఇటీవల జరిగిన వినూ మంకడ్ ట్రోఫీలో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఆర్యవీర్, అన్వయ్‌లకు సెలెక్టర్లు అవకాశం కల్పించారు. ఢిల్లీ తరఫున ఆడుతున్న 19 ఏళ్ల ఆర్యవీర్ సెహ్వాగ్ చండీగఢ్‌తో జరిగిన మ్యాచ్‌లో 143 బంతుల్లో 173 పరుగులు సాధించి ఆకట్టుకున్నాడు. మరోవైపు కర్ణాటక తరఫున బరిలోకి దిగిన 17 ఏళ్ల అన్వయ్ ద్రవిడ్ గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 100 బంతుల్లోనే 151 పరుగులు సాధించాడు. గతంలో శ్రీలంకతో జరిగిన యువ వన్డే మ్యాచ్‌లోనూ అన్వయ్ 67 బంతుల్లో 87 పరుగులు చేసి తన ప్రతిభను చాటుకున్నాడు. ఈ ప్రదర్శనలే ఆసియా కప్ జట్టులో వారికి చోటు దక్కడానికి దోహదపడ్డాయి.**పాకిస్థాన్‌తో కీలక పోరు** ఈ టోర్నీలో భారత్ గ్రూప్-ఎలో చోటు దక్కించుకుంది. ఈ గ్రూపులో పాకిస్థాన్, నేపాల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్లు ఉన్నాయి. గ్రూప్-బిలో బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్ఘానిస్థాన్, మలేషియా జట్లు పోటీపడనున్నాయి. భారత్ నవంబర్ 6న నేపాల్‌తో తొలి మ్యాచ్ ఆడనుండగా, నవంబర్ 8న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. నవంబర్ 10న యూఏఈతో చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. గ్రూపుల నుంచి తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నవంబర్ 12న జరిగే సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. నవంబర్ 14న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.భారత అండర్-19 జట్టు: లక్ష్య రాయ్‌చందానీ (కెప్టెన్), ఆర్యవీర్ సెహ్వాగ్, వి.కె. వినీత్, యశ్వర్ధన్ సింగ్ చౌహాన్ (వైస్ కెప్టెన్), కుషాగ్ర ఓజా, అర్జున్ రాజ్‌పుత్, మణాల్ చౌహాన్, అన్వయ్ ద్రవిడ్, రజత్ బఘేల్, వి. యశ్వీర్, ఆర్యన్ సావసాని, మోహిత్ ఉల్వా, కావ్య పటేల్, షవిన్ వినోద్, ఇషాన్ సూద్.

టీమిండియాకు ఎదురుదెబ్బ..
వన్డే సిరీస్‌కు స్టార్ పేసర్ దూరం!

- న్యూజిలాండ్‌తో సిరీస్‌కు ముందు గాయం కారణంగా ప్రసిద్ధ్ కృష్ణ ఔట్.. ఫిట్‌నెస్ సాధించడంలో విఫలం

న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌తో త్వరలో ప్రారంభం కానున్న ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు ముందు భారత క్రికెట్ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. తొడ కండరాల గాయంతో బాధపడుతున్న అతడు ఇంకా పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ నిర్ణయం తీసుకుంది. నవంబర్ 4 నుంచి న్యూజిలాండ్‌తో ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌లో అతడి సేవలు అందుబాటులో ఉండవు.**వెస్టిండీస్ సిరీస్‌లో గాయం.. కోలుకోవడానికి మరింత సమయం** ఇటీవల వెస్టిండీస్‌తో స్వదేశంలో



జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా ప్రసిద్ధ్ కృష్ణ గాయపడ్డాడు. రెండో వన్డే సమయంలో తొడ కండరాలకు గాయం కావడంతో మైదానానికి దూరమయ్యాడు. అప్పటి నుంచి బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో పునరావాస చికిత్స పొందుతున్నాడు. వన్డే సిరీస్‌కు ఎంపికైనప్పటికీ అతడి భాగస్వామ్యం ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంపై ఆధారపడి ఉంది. అయితే మ్యాచ్‌లు ఆడేందుకు అవసరమైన పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి మరింత సమయం కావాలని వైద్య బృందం సూచించింది. దీంతో న్యూజిలాండ్ పర్యటనలో వన్డే సిరీస్‌కు అతడిని దూరంగా ఉంచారు.**సిరాజ్‌కు ఇండియా-ఎ జట్టులో చోటు**మరోవైపు సీనియర్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌ను న్యూజిలాండ్-ఎతో జరిగే రెండో నాలుగు రోజుల మ్యాచ్ కోసం ఇండియా-ఎ జట్టులోకి చేర్చారు. అక్టోబర్ 31 నుంచి క్రైస్ట్‌చర్చ్‌లో ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. టెస్టు సిరీస్‌కు ముందు మ్యాచ్ ప్రాక్టీస్ పొందేందుకు ఈ అవకాశం ఉపయోగపడనుంది. అలాగే ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి తొలి వన్డే వరకు భారత జట్టుతోనే కొనసాగనున్నాడు. న్యూజిలాండ్-ఎతో జరిగే చివరి నాలుగు రోజుల మ్యాచ్ కోసం ఇండియా-ఎ జట్టులో చేరనున్నాడు.**నవంబర్ 4 నుంచి వన్డే సమరం**భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 4న ఆక్లాండ్‌లో ప్రారంభం కానుంది.

‘ఛావా’ డైరెక్టర్ నుంచి మరో బయోపిక్..
ఆకట్టుకుంటున్న ‘ఈఠా’ ట్రైలర్

బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త చిత్రం ‘ఈఠా‘. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ లావణీ కళాకారిణి వితాబాయి నారాయణ్‌గావ్‌కర్ జీవితం ఆధారంగా ఈ బయోపిక్ తెరకెక్కుతోంది. ‘ఛావా‘ వంటి బ్లాక్‌బస్టర్ చిత్ర దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.
మహారాష్ట్ర జానపద సంస్కృతిలో భాగమైన లావణీ నృత్యంలో ఆరితేరిన వితాబాయి పాత్రలో శ్రద్ధా కపూర్ ఒదిగిపోయినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఒక సాధారణ మహిళా కళాకారిణి తన ప్రయాణంలో ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలను ఇందులో కళ్లకు కట్టినట్టు చూపించారు. ఇది శ్రద్ధా కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోయే పాత్ర అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిలింస్ బ్యానర్‌పై దినేష్ విజాన్ నిర్మిస్తున్నారు. విలక్షణ నటుడు రణ్‌దీప్ హూడా కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

పాక్‌లోనూ ‘రామాయణ’ ఫీవర్..
రణ్‌బీర్ సినిమా కోసం కరాచీ హిందువుల పూజలు..

భారతీయ సినీ పరిశ్రమలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన చిత్రం ‘రామాయణ: ది రైజ్ ఆఫ్ ఎ లెజెండ్’. దర్శకుడు నితీశ్ తివారీ రూపొందించిన ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ అంచనాలు పెరుగుతున్నాయి. కేవలం మన దేశంలోనే కాకుండా, సరిహద్దులు దాటి పాకిస్థాన్‌లోనూ ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. తాజాగా పాకిస్థాన్‌లోని కరాచీలో నివసిస్తున్న హిందూ సమాజం ఈ సినిమా విజయం కోసం ప్రత్యేక వేడుకలు నిర్వహించడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.
స్థానిక యూట్యూబర్ షేర్ చేసిన ఒక వీడియోలో.. కరాచీలోని హిందువులు ‘రామాయణ’ సినిమా పోస్టర్‌ను పట్టుకుని వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. డప్పులు, సంప్రదాయ సంగీతం, నృత్యాలతో సందడి చేశారు. అనంతరం కరాచీలోని ప్రసిద్ధ లక్ష్మీనారాయణ ఆలయానికి చేరుకుని, అక్కడ సినిమా పోస్టర్‌ను ప్రదర్శించి, చిత్రం ఘన విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాన పాత్రధారులైన రణ్‌బీర్ కపూర్, సాయి పల్లవి, దర్శకుడు నితీశ్ తివారీతో పాటు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించడమే కాకుండా, ఆస్కార్ అవార్డును కూడా గెలుచుకోవాలని ఆకాంక్షించారు.
ఈ వేడుకల ద్వారా తమ సంతోషాన్ని, సినిమా బృందానికి శుభాకాంక్షలను పంచుకుంటున్నామని వారు తెలిపారు. “పాకిస్థానీ హిందువులమైన మాకు, రామాయణ కేవలం ఒక సినిమా కాదు. దాని కథ, సాంస్కృతిక ప్రాముఖ్యత మా సంప్రదాయాలతో, తరతరాల వారసత్వంతో మమ్మల్ని కలుపుతుంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విజయవంతం కావాలని కోరుకుంటున్నాం“ అని ఆ వీడియోలో పేర్కొన్నారు.
మరోవైపు, ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రీమియర్ షో తర్వాత ‘రామాయణ’ సినిమాకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. సినిమా చూసిన పలువురు లెటర్‌బాక్స్‌డ్‌లో తమ రివ్యూలను పంచుకున్నారు. నటీనటుల ప్రదర్శన, సంగీతం, విజువల్ ఎఫెక్ట్స్, భావోద్వేగ సన్నివేశాలను వారు ప్రత్యేకంగా ప్రశంసించారు.
ముఖ్యంగా శ్రీరాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటన ఎంతో స్వచ్ఛంగా ఉందని, రావణుడిగా యశ్ నటన సినిమాకే హైలైట్‌గా నిలిచిందని కొనియాడారు. చాలా మంది ప్రేక్షకులు ఈ సినిమాకు ఫైవ్ స్టార్ రేటింగ్స్ ఇస్తూ, పౌరాణిక గాథను తెరపై ఆవిష్కరించిన తీరు అద్భుతంగా ఉందని పేర్కొన్నారు.
నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. మొదటి భాగం ‘రామాయణ: ది రైజ్ ఆఫ్ ఎ లెజెండ్’, దీపావళి కానుకగా నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇక రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా, యశ్ రావణుడిగా నటించారు.

చక్కనమ్మ చిక్కిందా?

బుల్లి తెర ద్వారా వెండి తెరపై అడుగు పెట్టి సుదీర్ఘ కాలంగా రంగుల ప్రపంచంలో వినోదాన్ని అందిస్తున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పుష్కర కాలం దాటింది. హిందీ సీరియల్స్, హిందీ సినిమాలతో ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేస్తూ వచ్చిన ముద్దుగుమ్మకు లక్కీగా తెలుగు సినిమా ‘సీతారామం‘ సినిమాతో హిట్ పడింది. ఆ సినిమాలో చిన్న పాత్ర కోసం మృణాల్‌ను దర్శకుడు హను రాఘవపూడి కలవడం జరిగిందని, కానీ ఆమెను చూసిన తర్వాత సీతా మహాలక్ష్మి పాత్రకు మృణాల్ అయితేనే బాగుంటుందనే నమ్మకంతో ఆమెను నటింపజేశాడు. ఆయన నమ్మకంను మృణాల్ నిలుపుకుంది, అంతే కాకుండా సీతా మహాలక్ష్మి పాత్ర గురించి ఎప్పటికీ తెలుగు ప్రేక్షకులు చెప్పుకునే విధంగా నటించి, అందంగా కనిపించి మెప్పించింది. అందుకే సీతారామం సినిమా మృణాల్ కెరీర్ లో చాలా స్పెషల్ మూవీ అనడంలో సందేహం లేదు. హీరోయిన్‌గా మృణాల్ ఠాకూర్‌కి టాలీవుడ్ నుంచి మంచి ఆఫర్లు వచ్చాయి. కానీ ఈమెకు బాలీవుడ్‌లో స్టార్‌డం దక్కించుకోవడం ఆసక్తి. అందుకే టాలీవుడ్‌లో వరుసగా సినిమాలు చేస్తూ కూడా బాలీవుడ్‌లో ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంటుంది. తెలుగులో డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడికి మంచి హిట్ పడింది. అయితే తెలుగులో మరిన్ని సినిమాలు చేయడానికి మాత్రం ఈ అమ్మడు ఆసక్తి చూపడం లేదు అనేది కంప్లైంట్. బాలీవుడ్‌లో ఈ మధ్య కాలంలో రెండు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాల ఫలితంతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ హిందీ సినిమాలు చేస్తూనే ఉంది. సౌత్ లో వస్తున్న ఆఫర్లను ఈమె సున్నితంగా తిరస్కరిస్తుందనే పుకార్లు వినిపిస్తున్నాయి. సౌత్ లో రాకా తర్వాత ఇప్పటి వరకు ఈమె కొత్త సినిమాను కమిట్ కాలేదు

9వ నెలలోనూ సమంత వర్కౌట్లు..

ప్రముఖ నటి సమంత ప్రస్తుతం తన ప్రెగ్నెన్సీలో చివరి దశను ఆస్వాదిస్తున్నారు. త్వరలోనే పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్న ఆమె, గర్భంతో ఉన్నప్పటికీ తన ఫిట్‌నెస్ పట్ల ఏమాత్రం రాజీ పడటం లేదు. తాజాగా తొమ్మిదో నెలలోకి అడుగుపెట్టిన సందర్భంగా తన గర్భధారణ ప్రయాణంలో ఫిట్‌నెస్ ఎంత ముఖ్యమో తెలియజేస్తూ ఒక స్ఫూర్తిదాయక వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ‘చ9. ది ఫైనల్ ల్యాప్‘ (చివరి అంకం) అనే క్యాప్షన్‌తో ఆమె చేసిన ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ వీడియోలో సమంత తన గర్భం దాల్చిన మొదటి నెల నుంచి తొమ్మిదో నెల వరకు వివిధ దశల్లో చేసిన వర్కౌట్లను చూపించారు. ముఖ్యంగా, లేటెస్ట్ క్లిప్‌లో ఆమె ఛాతీకి దగ్గరగా డంబెల్ పట్టుకుని వెయిటెడ్ స్క్వాట్స్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. గర్భం కారణంగా తన శరీరం మార్పులకు అనుగుణంగా వ్యాయామ దినచర్యను ఎలా మార్చుకున్నారో సమంత గతంలోనే వివరించారు.
“ఈ రోజుల్లో ట్రైనింగ్ కాస్త భిన్నంగా ఉంది. ఎక్కువగా శ్రమించడం కంటే, శరీరం చెప్పేది వినడంపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నాను“ అని ఆమె గతంలో ఒక వర్కౌట్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇప్పుడు ఆమె షేర్ చేసిన వీడియో కూడా అదే విషయాన్ని స్పష్టం చేస్తోంది.
కాగా, సమంత తన భర్త, ప్రముఖ ఫిల్మ్‌మేకర్ రాజ్ నిడిమోరుతో కలిసి తమ తొలి బిడ్డకు స్వాగతం పలకనున్నారు. కొద్ది వారాల క్రితం, ఈ జంట కోయంబత్తూరులోని సద్గురు ఈశా ఫౌండేషన్‌లో తమ కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య సంప్రదాయబద్ధంగా సీమంతం వేడుకను జరుపుకున్నారు. సమంత, రాజ్ 2025 డిసెంబర్‌లో ఇదే ఈశా యోగా సెంటర్‌లోని లింగ భైరవి ఆలయంలో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. సమంత పోస్ట్‌పై నటి కృతి కర్బందా స్పందిస్తూ.. “మీ ముగ్గురికీ నా ప్రేమ“ అంటూ కామెంట్ చేశారు. సమంత ఫిట్‌నెస్ స్ఫూర్తిపై అభిమానులు, తోటి నటీనటులు ప్రశంసలు కురిపిస్తున్నారు. గర్భంతో ఉన్నప్పటికీ చురుకుగా ఉంటూ ఎంతో మందికి ఆమె ఆదర్శంగా నిలుస్తున్నారు

గొప్ప సందేశాన్నిచ్చే సినిమా

యువన్‌కృష్ణ ఎంటర్‌టైన్‌మెంట్స్, మనస్విని భాగ్యరాజ సమర్పణలో కార్తీక్ భాగ్యరాజ రచన, దర్శకత్వంలో రూపొందిన చిత్రం ‘డియర్ ఆస్ట్రోనాట్’. ఈ చిత్రంలో సౌమిత్, శ్రేయసి సేన్, కమల్ కామరాజు, గీతా భాస్కర్, చైత్ర ముఖ్య పాత్రలను పోషించారు. ఈ మూవీని నవంబర్ 20న విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో నిర్వహించిన సాంగ్ లాంచ్ ఈవెంట్‌కి సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ “ఆస్ట్రోనాట్ అవ్వాలనే కోరిక ఉండటం, ఆ కోరిక చుట్టూ కథను తీయడం బాగుంది. ఇది చాలా మంచి ప్రయోగం. ఎవరైనా సరే ఎంత పెద్ద కలలైనా కనొచ్చు, వాటిని సాకారం చేసుకోవచ్చు అనే గొప్ప సందేశాన్ని ఇచ్చేలా సినిమాని రూపొందించారు”అని అన్నారు. కమల్ కామరాజ్ మాట్లాడుతూ “కథకు ప్రాధాన్యమున్న చిత్రమిది. అందరికీ స్ఫూర్తినిచ్చే చిత్రమిది”అని తెలియజేశారు. సౌమిత్ మాట్లాడుతూ “డియర్ ఆస్ట్రోనాట్’ చిత్రంలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. అందరికీ కనెక్ట్ అవుతుంది. ప్రేక్షకులు అందరి పాత్రలతో ప్రయాణం చేస్తారు. మా సినిమా కచ్చితంగా హిట్ అవుతుంది”అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రేయసి సేన్, శరణ్య ప్రదీప్, గీతా భాస్కర్, గడ్డం వీరు, మార్తాండ్ కె వెంకటేష్, కార్తిక్, కృష్ణవేణి, మేఘన పాల్గొన్నారు.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237